

TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 67 | పేజిలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 19 అక్టోబర్ 2026 | వెల : 4/-



## సౌదీ అరేబియాలోని భారతీయులకు అలర్ట్

- భద్రతా నిబంధనలు పాటించాలంటూ ఆదేశం
- హౌతీ తిరుగుబాటుదారుల దాడులతో సౌదీలోని భారతీయ కార్యాలయం అడ్వైజరీని జారీ
- అత్యవసర హెచ్చరికలు వస్తే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచింది

## టామ్‌కామ్ వ్యవహారంపై సీఐడీ విచారణ జరిపించాలి

- జర్మనీలో ఉద్యోగాల పేరుతో 75 మంది యువతకు మోసం చేశారని ఆరోపణ..
- ఒక్కొక్కరి నుంచి రూ.4.5 లక్షలు వసూలు చేశారని విమర్శ
- వసూలు చేసిన డబ్బులు తిరిగి చెల్లించాలి..
- బాధితులకు నష్టపరిహారం అందించాలి..
- ప్రత్యామ్నాయ ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు



హైదరాబాద్

జర్మనీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ టామ్ కామ్ ద్వారా నిరుద్యోగ యువతను మోసం చేశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆరోపించారు. రాష్ట్రానికి చెందిన 75 మంది యువత నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.4.5 లక్షల చొప్పున వసూలు చేసి రెం డేళ్లుగా ఉద్యోగాలు కల్పించకుండా ఇబ్బందు లకు గురిచేస్తున్నా రని విమర్శించారు. కొందరు యువత తమ పుస్తెలతాళ్లు సైతం తాకట్టుపెట్టి డబ్బులు చెల్లించినా, ఇప్పటివరకు కనీసం ఒక్క ఇంటర్వ్యూ కూడా నిర్వహించలేదని ఆరోపించారు. ఈ వ్యవహా రంపై ఆయన ఎక్స్ వేదికగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. టామ్‌కామ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బాధితుల నుంచి వసూలు చేసిన ప్రతి పైసాను వెంటనే తిరిగి చెల్లించా లని, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ విలువైన సమయాన్ని కోల్పోయిన యువతకు నష్టపరిహారం అందించాలని కోరారు. మోసపోయిన వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని అన్నారు.

- మిగతా 3లో

# అంబరాన్నంటిన సంబురాలు

### ఆడపడుచుల ఆటపాటలతో మార్మోగిన తెలంగాణ!

### తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు!

- పూల పండుగకు పల్లెపల్లెనా పండుగ శోభ..
- ఆటపాటలతో మార్మోగిన తెలంగాణ
- ట్యాంక్‌బండ్‌పై మహా బతుకమ్మ ర్యాలీ..
- 700 మంది కళాకారులు, 600 మందికిపైగా మహిళల సందడి
- పూల సోయగాలు.. జానపద గీతాలు.. తెలంగాణ అంతటా పండుగ కోలాహలం!



హైదరాబాద్

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ మహిళలు జరుపుకునే ఈ పండుగలో భాగంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు, యువతులు, చిన్నారులు చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, వలయాకారంలో నృత్యాలు చేస్తూ సందడి చేశారు. గ్రామాలు, పట్టణాలు పూల సోయగాలతో కళకళలాడగా, ఎక్కడ చూసినా పండుగ వాతావరణం కనిపించింది. తెలంగాణ అస్తిత్వాన్ని, ఆడపడుచుల ఆత్మీయతను, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని చాటిచెప్పే బతుకమ్మ సంబురాలు

- మిగతా 3లో



## సీఈసీని ఎవరూ కాపాడలేరు

- వెంటనే సర్‌ను నిలిపివేయాలి
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందే
- ఎన్నికల సంఘం వ్యవస్థలో సమూల మార్పులు చేపట్టాలని కాంగ్రెస్ మరోసారి డిమాండ్



## మా తీర్పు కాగితాలకే పరిమితం కావాలా?

- రుతుక్రమ ఆరోగ్యంపై రాష్ట్రాల నిర్లక్ష్యం
- సుప్రీం కోర్టు సీరియస్
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద రుతుక్రమ ఆరోగ్యాన్ని ప్రాథమిక హక్కుగా గుర్తించిన చారిత్రాత్మక తీర్పు అమలుపై రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నిర్లక్ష్యంపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం



# సౌదీ అరేబియాలోని భారతీయులకు అలర్ట్

సౌదీ అరేబియాలో భద్రతాపరమైన ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో భారత రాయబార కార్యాలయం కీలక సూచనలు జారీ చేసింది. సౌదీ ప్రభుత్వం జారీచేసే మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని భారతీయులకు సూచించింది. ప్రమాదం తొలగిపోయేవరకు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని కిటికీలు, అద్దాలు, బాల్కనీలకు దూరంగా సురక్షితమైన గదుల్లోనే ఉండాలని పేర్కొంది. మక్కా, మదీనా, రియాద్, తూర్పు ప్రావిన్సుల్లో అత్యవసర సహాయం కోసం '911' నంబర్‌కు, మిగతా ప్రాంతాల వారు '998' నంబర్‌కు కాల్ చేయాలని భారత ఎంబసీ సూచించింది. ముఖ్యంగా దాడికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేయవద్దని భారత ఎంబసీ హెచ్చరించింది.

సౌదీ అధికారులు అత్యవసర హెచ్చరికల కోసం జాతీయ ముందస్తు హెచ్చరిక వేదిక ద్వారా జారీ చేస్తున్న తాజా మార్గదర్శకాలను గమనించాలని, వాటిని తప్పనిసరిగా పాటించాలని ఆదివారం సూచించింది. అత్యవసర హెచ్చరికలు అందినప్పుడు ఆందోళన చెందకుండా ప్రశాంతంగా ఉండాలని సౌదీ అధికారులు సూచించారు. ప్రమాదం తొలగిపోయే వరకు భవనంలోని సురక్షిత ప్రాంతానికి వెంటనే వెళ్లాలని, వీలైతే కిటికీలకు దూరంగా ఉన్న లోపలి గదిలో ఉండాలని తెలిపారు. ప్రమాదం ముగిసే వరకు ఇళ్లను లేదా భవనాలను విడిచి బయటకు రావద్దని, బహిరంగ ప్రదేశాలు, కిటికీలు, అద్దాలకు దూరంగా ఉండాలని సూచించారు. బాల్కనీలు, భవనాల పైకప్పులపై నిలబడకూడదని స్పష్టం చేశారు.

**బయట ఉంటే ఏం చేయాలి?**

హెచ్చరికలు వచ్చిన సమయంలో బయట ఉన్నవారు సమీపంలోని భవనంలోకి వెళ్లాలని లేదా బలమైన రక్షణ కల్పించే గోడ వంటి నిర్మాణం వెనుక ఆశ్రయం పొందాలని సూచించారు. జనసమూహాలు, ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండాలని, ఘటనలకు సంబంధించిన ఫొటోలు తీయడం మానుకోవాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. వాహనం నడుపుతున్న సమయంలో అత్యవసర హెచ్చరిక అందితే వంతెనలు, ఎత్తైన భవనాలకు దూరంగా రహదారి పక్కన వాహనాన్ని నిలిపివేయాలని సూచించారు. అధికారుల నుంచి తదుపరి సమాచారం వచ్చే వరకు వారి సూచనలను



పాటించాలని తెలిపారు.

**అత్యవసర నంబర్లు ఇవే**

ప్రమాదం లేదా ముప్పు ఎదురైనప్పుడు సౌదీ అరేబియాలోని మక్కా, మదీనా, రియాద్, తూర్పు ప్రావిన్స్ ప్రాంతాల్లో 911 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. మిగతా ప్రాంతాల్లో అత్యవసర సహాయం కోసం 998 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ప్రభుత్వ అధికారిక మార్గాల ద్వారా వెలువడే ప్రకటనలు, సూచనలను మాత్రమే అనుసరించాలని భారత రాయబార కార్యాలయం భారతీయులకు విజ్ఞప్తి చేసింది.

**రియాద్ విమానాశ్రయంపై దాడితో ఆందోళనలు**

యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారులు సౌదీ అరేబియాపై డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేస్తున్న నేపథ్యంలో భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయి. అక్టోబర్ 10న రియాద్‌లోని కింగ్ ఖాలిద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై జరిగిన ప్రాణాంతక దాడిలో ఓ భారతీయుడు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ ఘటనతో భారత రాయబార కార్యాలయం మరోసారి భద్రతా సూచనలు జారీ చేసింది.

**హూతీలకు సౌదీ హెచ్చరిక**

మరోవైపు తమ విమానాశ్రయాలతోపాటు ఓడరేవులు, చమురుకేంద్రాలు, పౌర సదుపాయాలపై తక్షణమే దాడులు నిలిపివేయాలని హూతీ రెబల్స్‌కు సౌదీ హెచ్చరిక చేసింది. రియాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కూటమి అధికార ప్రతినిధి మేజర్ జనరల్ తుర్కీ అల్-మల్కీ ఈ మేరకు హెచ్చరిక చేశారు. అభా, నజ్రాన్, జాజాన్ విమానాశ్రయాలపై హూతీలు చేసిన దాడుల వీడియోలను మీడియా ముందు ప్రదర్శించారు. సౌదీలోని విమానాశ్రయాలపై జరిగిన వరుస దాడుల్లో 19మంది ప్రాణాలు కోల్పోగా, 364మంది గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. యెమెన్ పౌరులకు హాని జరగకుండా హూతీల సైనిక స్థావరాలనే తమ బలగాలు దాడులు చేస్తున్నట్లు సౌదీ కూటమి మేజర్ జనరల్ తెలిపారు.

# ఓట్ల చోరీకి పాల్పడుతున్న వారికి శిక్ష తప్పదు

ఓట్లచోరీకి పాల్పడుతున్న ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జజుజ జ్ఞానేశ్ కుమార్ త్వరలోనే చట్టం ముందు నిలవాల్సి వస్తుందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. వారు తమ తప్పులకు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. గోవాలోని మర్గావ్‌లో జరిగిన కాంగ్రెస్ గోయ్ రఖోన్ యాత్రలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి 2కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించిన రాహుల్ జ్ఞానేశ్ కుమార్ ఓట్ల చోరీకి పాల్పడుతుంటే మోదీ, అమిత్ షా ఆయనకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ రాజ్యాంగాన్ని పరిరక్షించే శక్తి అని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మోదీ, షా, జ్ఞానేశ్ కుమార్‌లను వదిలిపెట్టేది లేదని రాహుల్ గాంధీ తేల్చిచెప్పారు. "ఓటు చోరీ విషయంలో ఇక ఎలాంటి సందేహాలకు తావులేదు. మోదీ తెరవెనుక ప్రణాళికలు రచిస్తే, అమిత్ షా వాటిని నిర్వహిస్తున్నారు. సీఈసీ అమలు చేస్తున్నారు. మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్ మా నుంచి తప్పించుకోలేరు. రాజ్యాంగాన్ని పరిరక్షించే బాధ్యత కాంగ్రెస్‌పై ఉంది. నాపై 45కు పైగా పరువునష్టం కేసులు ఉన్నాయి. వాటిలో మోదీ, అమిత్ షాలకు సంబంధించిన వ్యక్తులు దాఖలు చేసిన కేసులే ఉన్నాయి. అయితే, ప్రధానమంత్రి ఓటు చోరీకి పాల్పడ్డారని నా ఆరోపణపై ఇప్పటివరకు కేసు నమోదు కాలేదు. ఈ అంశంపై కేసు పెడితే అది పూర్తిస్థాయి న్యాయపరమైన వ్యవహారంగా మారుతుందనే భయంతోనే వెనుకడుగు వేస్తున్నారు. మధ్యప్రదేశ్, హరియాణా, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, బంగాల్?, అసోంలలో ఓటు చోరీ జరిగిందని



ఆధారాలతో సహా నిరూపించాం. ప్రతిపక్షాలకు చెందిన ఓట్లను తొలగించడం, అధికార పార్టీకి అనుకూలంగా ఓట్లు చేర్చారు. ఓటర్లను ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు మార్చారు. ఇతర రాష్ట్రాల నుంచి ఓటర్లను తీసుకురావడం వంటి అక్రమాలు జరిగాయి. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత మాపై ఉంది"

**'అదానీ, అంబానీలకు ప్రయోజనాలు'**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొందరు పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా వ్యవహరిస్తోందని రాహుల్ ఆరోపించారు. గౌతమ్ అదానీ, ముఖేశ్ అంబానీలకు మేలు చేకూర్చేలా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, భూములు, ఇతర ఆర్థిక అవకాశాలను కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రతిఫలంగా ఆయా పారిశ్రామికవేత్తలు ప్రభుత్వానికి ప్రచారం కల్పిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం కొందరు బిలియనీర్లకు డబ్బు, కాంట్రాక్టులు, భూములు అందిస్తూ, వారి ద్వారా రాజకీయ ప్రచార ప్రయోజనాలు పొందుతోందని వ్యాఖ్యానించారు. దేశంలో ప్రభుత్వ వ్యవస్థ పనిచేస్తున్న తీరుపై ప్రశ్నలు లేవనెత్తారు.

**'గోవాలో భూములు లాక్కుంటున్నారు'**

గోవాలో రైతులు, పేదలకు చెందిన భూములను ప్రభుత్వం లాక్కొని బయటి వ్యక్తులకు అప్పగిస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రాంతీయ మాస్టర్ ప్లాన్ రద్దు నేపథ్యంలో ప్రభుత్వానికి సన్నిహితులైన వారికి భూములు కట్టబెట్టే పరిస్థితులు ఏర్పడ్డాయని విమర్శించారు. రాష్ట్ర సహజ సంపద, సాంస్కృతిక వారసత్వాన్ని ఆర్థిక ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. దేశంలో అత్యధిక నిరుద్యోగం ఉన్న రాష్ట్రంగా గోవా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలు లేక యువత విదేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఉద్యోగ కల్పన వ్యవస్థను బీజేపీ ప్రభుత్వం దెబ్బతీసిందని విమర్శించారు. గతంలో నరేంద్ర మోదీ హయాంలో గుజరాత్ నమూనా గురించి మాట్లాడేవారని, ఇప్పుడు గోవాలో అవినీతి నమూనా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు

**'యువతను వెలివేసే వ్యవస్థ'**

దేశంలోని విద్యా వ్యవస్థపై కూడా రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. డబ్బు అధికారం లేనివారిని, ఆంగ్లంలో మాట్లాడలేని వారిని ప్రస్తుత వ్యవస్థ పక్కన పెడుతోందని విద్యార్థులతో తన సంభాషణకు సంబంధించిన వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. లక్షలాది మంది భారతీయ యువతకు విద్యా అవకాశాలు దక్కకుండా చేసే విధానాన్ని విద్యా వ్యవస్థగా పిలవలేమని వ్యాఖ్యానించారు.

# మా తీర్పు కాగితాలకే పరిమితం కావాలా?

రుతుక్రమ ఆరోగ్యాన్ని (బహిష్టు పరిశుభ్రత) ప్రాథమిక హక్కులో భాగంగా గుర్తిస్తూ ఇచ్చిన తీర్పు అమలుపై రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు స్పందించకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం కోరినప్పటికీ ఇప్పటివరకు అవసరమైన వివరాలు అందించకపోవడంపై ప్రశ్నించింది. తదుపరి విచారణ నాటికి కూడా స్పందించకపోతే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించింది. జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం అక్టోబర్ 13న ఈ అంశంపై విచారించింది. బహిష్టు ఆరోగ్యానికి సంబంధించిన ప్రాథమిక హక్కు తీర్పు కేవలం కాగితాలకే పరిమితం కాకూడదని స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణ కల్పిస్తుందని ధర్మాసనం గుర్తుచేసింది. రుతుక్రమ పరిశుభ్రత, ఆరోగ్యం కూడా ఈ హక్కులో భాగమని సుప్రీం కోర్టు ఇప్పటికే ప్రకటించిందని తెలిపింది. సెప్టెంబర్ 1న ఇచ్చిన ఆదేశాల్లో తీర్పులో ప్రస్తావించిన లోపాల్ని పరిశీలించి, వాటిపై తీసుకున్న చర్యల వివరాల్ని తదుపరి విచారణకు సమర్పించాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించినట్లు బెంచ్ గుర్తుచేసింది. అయినా కేంద్రం కోరిన సమాచారం ఇవ్వకపోవడంపై కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. కోర్టు తీర్పులో చెప్పిన అంశాలు కేవలం కాగితాలపైనే ఉంటే, ఈ ప్రాథమిక హక్కును కేంద్రం, రాష్ట్రాలు ఎలా అమలు చేస్తాయని ప్రశ్నించింది.



**తీర్పు ప్రాముఖ్యతను అర్థం చేసుకోండి- డిసెంబర్ 14 డెడ్‌లైన్**

కేంద్ర ప్రభుత్వం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి- ఈ అంశాన్ని కేంద్రం తీవ్రంగా పరిగణిస్తోందని, తీర్పు అమలు తీరుపై వివరాలు ఇవ్వాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్ని కోరినట్లు తెలిపారు. అయితే ఇప్పటివరకు స్పందన రాలేదని ఆమె కోర్టుకు వివరించారు. దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ధర్మాసనం- కేంద్రం కోరినా రాష్ట్రాలు ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించింది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తమ తీర్పు ప్రాముఖ్యతను గుర్తించాయని భావిస్తున్నట్లు తెలిపిన ధర్మాసనం- ఆయా రాష్ట్రాలు తీసుకున్న చర్యలకు లిఖితపూర్వక వివరాలు సేకరించాలని కేంద్రాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ సమయంలోనూ కొన్ని రాష్ట్రాలైనా స్పందించలేదని కేంద్రం చెబితే, సంబంధిత రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించింది. చివరిసారిగా అవకాశం ఇస్తూ కేసు విచారణను డిసెంబర్ 14 కు వాయిదా వేసింది. 'మేం తీర్పులో చెప్పిన విషయాలు కేవలం కాగితాలకే పరిమితమైతే, కేంద్రం, రాష్ట్రాలు ఈ ప్రాథమిక హక్కును చిన్నారి బాలికలకు ఎలా అందిస్తాయి? సుదూర ప్రాంతాల్లో రుతుస్రావ పరిశుభ్రత సదుపాయాలు లేక చదువుకు దూరమవుతున్న వేలాది మంది బాలికల సంక్షేమం కోసం ఈ తీర్పు ఇచ్చామని గుర్తించాలి.' అని సుప్రీంకోర్టు తెలిపింది.

**పాఠశాలల్లో బాలికల సమస్యలపై దృష్టి**

రుతుక్రమ పరిశుభ్రత సమస్యల కారణంగా, సరైన సదుపాయాలు లేనందున ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లోని బాలికలు చదువును మధ్యలోనే మానేస్తున్నారని సుప్రీం కోర్టు పేర్కొంది. అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడటమే తీర్పు ప్రధాన ఉద్దేశాల్లో ఒకటని తెలిపింది. సెప్టెంబర్ 1న ఇచ్చిన ఆదేశాల్లో పాఠశాలల్లో బాలురు, బాలికలకు వేర్వేరుగా ఉండే మరుగుదొడ్లు ఎన్ని ఉన్నాయనే దానితో పాటు, అవి సరిగా ఉన్నాయా లేదా అనే అంశంపై దృష్టి పెట్టాలని స్పష్టం చేసింది. ఇంకా మరుగుదొడ్లకు నీటి సౌకర్యం సరిగా ఉందా లేదా, బాలికలకు ప్రైవసీ, సులభంగా అక్కడికి చేరుకునే సౌకర్యాలు ఉన్నాయో లేదో పరిశీలించాలని ఆదేశించింది. దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో బాలబాలికలకు విడివిడిగా నీటి సదుపాయం కలిగిన 30458 మరుగుదొడ్లను ఇప్పటికే నిర్మించామని కేంద్ర ప్రభుత్వం గతంలోనే అత్యున్నత న్యాయస్థానానికి తెలియజేసింది. ఇంకా 4236 మరుగుదొడ్ల నిర్మాణం తుది దశలో ఉందని పేర్కొంది. ఇక అంతకుముందు ఈ ఏడాది జనవరి 30న కీలక తీర్పులో కూడా సుప్రీం కోర్టు పలు ఆదేశాలు జారీ చేసింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లు అన్నింట్లోనూ నీటి సౌకర్యంతో కూడిన, వేర్వేరు మరుగుదొడ్లు ఉండాలని స్పష్టం చేసింది. అలానే ప్రతి పాఠశాలలో బాలికలకు శానిటరీ న్యాప్‌కిన్లను ఉచితంగా అందించాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. వీటి అమలు తీరుపైనే రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి వివరాలు కోరింది.

## సీఈసీని ఎవరూ కాపాడలేరు

రాజకీయ పార్టీలకు డిజిటల్, ప్రింట్ రూపాల్లో చదవగలిగే (రీడబుల్), శోధించగలిగే (సర్చబుల్) రూపాల్లో ఓటర్ల జాబితాలను అందించాలని ఎన్నికల సంఘం నిర్ణయించడంపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. ఓట్ల దొంగలకు వ్యతిరేకంగా దేశమంతా రోడ్లపైకి వచ్చి పోరాడినదానికి ఫలితంగానే ఈ విజయం దక్కిందని కాంగ్రెస్ ఆదివారం వ్యాఖ్యానించింది. ఇదే సమయంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవి నుంచి తప్పుకోవాలని, ఇంకా వివాదాస్పద ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను తక్షణమే నిలిపి వేయాలన్న తమ డిమాండ్లను పార్టీ మరోసారి గట్టిగా వినిపించింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ- ఎన్నికల సంఘాన్ని ఓటర్ల జాబితాలను సెర్చ్ చేయగలిగే రూపంలో అన్ని రాజకీయ పార్టీలకు అందించాలని నిరంతరం కోరుతున్నారని జైరాం రమేశ్ గుర్తుచేశారు. 2018లో మధ్యప్రదేశ్‌లో లక్షలాది బోగస్ ఓటర్లను కాంగ్రెస్ గుర్తించిన తర్వాత ఎన్నికల సంఘం సెర్చ్ చేయగలిగే ఓటర్ల జాబితాలను అందించడం పూర్తిగా నిలిపివేసిందని ఆయన ఆరోపించారు. అప్పటి నుంచి 8 ఏళ్ల పాటు తాము డిమాండ్లు చేస్తున్నా, వాటిని పట్టించుకోవడం లేదని, దీని వల్లనే ఓట్ చోరీకి అవకాశం ఏర్పడిందని విమర్శించారు.

**ఓటర్ల జాబితాలపై ఈసీ కీలక నిర్ణయం**

2026, అక్టోబర్ 15న ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసిందని జైరాం రమేశ్ తెలిపారు. రెండేళ్ల విరామం తర్వాత 17 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో తిరిగి ప్రారంభమైన ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ ప్రక్రియ కోసం రాజకీయ పార్టీలకు సెర్చ్ చేయగలిగే రూపంలో ఓటర్ల జాబితాలను అందించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ఓట్ల చోరీకి వ్యతిరేకంగా ప్రజలు నిరసనలు తెలియజేస్తున్న నేపథ్యంలోనే ఈసీ నుంచి ఈ ప్రకటన వచ్చిందని వ్యాఖ్యానించారు. ప్రతిసారీ ఓట్ల చోరీ ఆరోపణలు బయటపడినప్పుడు కేంద్ర ప్రభుత్వం ఏదో ఒక కొత్త విధానాలను అనుసరిస్తోందని జైరాం రమేశ్ విమర్శించారు. చదవగలిగే ఓటర్ల జాబితాలను నిలిపివేయడం, నకిలీ ఓటర్లను చేర్చడం, సర్ ప్రక్రియ వంటివి ఈ కోవలోకే వస్తాయని స్పష్టం చేశారు. ఈసారి మాత్రం అలా కుదరదని హెచ్చరించారు.

**రిస్క్‌లో 13 కోట్లకుపైగా ఓట్లు- సీఈసీ తప్పుకోవాల్సిందే**

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సూచనల మేరకు నడుచుకుంటూ జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల సంఘంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీశారని జైరాం రమేశ్ ఈ సందర్భంగా ఆరోపించారు. ఆయన ఎట్టి పరిస్థితుల్లోనూ తన పదవి నుంచి తప్పుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు. సీఈసీ రాజీనామాతోనే సమస్య పరిష్కారం కాదని, ఎన్నికల సంఘం వ్యవస్థను, దాని ఐటీ వ్యవస్థను కూడా సమూలంగా పునర్వ్యవస్థీకరించాలనేదే కాంగ్రెస్ డిమాండ్ అని వెల్లడించారు. సర్ ప్రక్రియ వల్ల సుమారు 13 కోట్ల మందికిపైగా భారతీయుల ఓటు హక్కు ప్రమాదంలో పడిందని రమేశ్ పేర్కొన్నారు. అందుకే ఈ ప్రక్రియను వెంటనే నిలిపివేయాల్సిందిగా కోరారు.

**17 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఎస్ఆర్**

మరోవైపు ఎన్నికల సంఘం ఇటీవల 17 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రతి ఏటా నిర్వహించే ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (రూా=) చేపట్టాలని నిర్ణయించింది. ఎస్ఐఆర్‌తో దీనికి సంబంధం లేదు. వచ్చే ఏడాది ప్రారంభంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలు కూడా ఇందులో కొన్ని ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ఓటరు జాబితా మార్పు చేర్పులు చేసి తుది జాబితాను జనవరి 4న ప్రచురించనున్నారు. ఎస్ఎస్ఆర్ అనేది ఎన్నికల సంఘం ఏటా నిర్వహించే సాధారణ ప్రక్రియ అని ఒక సీనియర్ అధికారి వివరించారు. ముఖ్యంగా ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో దీనిని చేపడతారని తెలిపారు. ఈ 17 రాష్ట్రాలు, యూటీల్లో సర్ ప్రకియ ఇప్పటికే పూర్తయిందని చెప్పుకొచ్చారు. ఈ ఎస్ఎస్ఆర్ ప్రక్రియలో భాగంగానే తొలిసారిగా రాజకీయ పార్టీలకు డ్రాఫ్ట్, తుది ఓటర్ల జాబితాలను చదవగలిగే రూపంలో హార్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీల రూపంలో అందించనుంది ఈసీ. ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో అభ్యర్థులకు కూడా ఈ జాబితాల్ని అందించాలని నిర్ణయించింది.

## భారత్‌లో 11 లక్షలకుపైగా ఉపాధ్యాయులు కొరత

ప్రపంచవ్యాప్తంగా నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయుల కొరత ప్రధాన అడ్డంకిగా మారుతోంది. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ప్రకారం 2030 నాటికి పిల్లలందరికీ ప్రాథమిక, మాధ్యమిక విద్యను అందించడం, తక్కువ ఖర్చులో ఉన్నత విద్యను కల్పించడం, ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను అందించాలి. అయితే యునెస్కో ఇటీవల విడుదల చేసిన 'గ్లోబల్ రిపోర్ట్ ఆన్ టీచర్స్' నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఉపాధ్యాయుల కొరత ఈ విద్యావ్యవస్థను కుదిపేస్తోంది. ప్రీ ప్రైమరీ నుంచి సెకండరీ స్థాయి వరకు ప్రతి చిన్నారికి మెరుగైన విద్య అందించాలంటే 2030 నాటికి మరో 5 కోట్ల మంది ఉపాధ్యాయులు అవసరం అని నివేదికలో వెల్లడించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సుమారు 10.7 కోట్ల మంది ఉపాధ్యాయులు పనిచేస్తుండగా, ప్రతి ఇద్దరు ఉపాధ్యాయులకు అదనంగా మరో ఉపాధ్యాయుడు అవసరమయ్యే పరిస్థితి ఉందని నివేదిక పేర్కొంది.

**ఉపాధ్యాయుల నియామకానికి ఏటా రూ.10.14 లక్షల కోట్లు**

ఉపాధ్యాయుల కొరతను అధిగమించడానికి కొత్త నియామకాలు చేపట్టడం, ఖాళీలను భర్తీ చేయడం, వేతనాలు చెల్లించడం వంటి వాటికి భారీగా నిధులు అవసరం అవుతాయని యునెస్కో నివేదిక తెలిపింది. 2030 నాటికి విద్య లక్ష్యాల్ని చేరుకోవాలంటే ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు రూ. 10.14 లక్షల కోట్ల నిధులు అవసరం అని అంచనా వేసింది. ఉపాధ్యాయుల కొరత కారణంగా ప్రస్తుతం ఆ వృత్తిలో ఉన్న వారిపై పనిభారం పెరుగుతోంది. దీని వల్ల విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ తగ్గడం, బోధనలో నాణ్యత దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. పేద దేశాలు, ముఖ్యంగా సబ్-సహారా ఆఫ్రికా ప్రాంతంలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని యునెస్కో నివేదిక వెల్లడించింది. నైజీరియా, ఘనా, కాంగో రిపబ్లిక్, కామెరూన్, కెన్యా, జింబాబ్వే, మొజాంబిక్, జాంబియా వంటి దేశాలతో కూడిన సబ్ సహారా ఆఫ్రికా ప్రాంతంలో ప్రాథమిక విద్యకు 2030 నాటికి అత్యధికంగా 43.91 లక్షల మంది ఉపాధ్యాయులు అవసరం అవుతారని అంచనా వేసింది. ఇంకా మయన్మార్, ఇండోనేసియా, మలేసియా వంటి దేశాలు ఉన్న ఆగ్నేయాసియా ప్రాంతంలో మరో 30.50 లక్షల మంది ఉపాధ్యాయులు అవసరమని పేర్కొంది.

**సెకండరీ ఎడ్యుకేషన్‌కు 3.11 కోట్ల మంది కొత్త టీచర్లు**

9, 10 తరగతుల విద్యార్థులకు మెరుగైన విద్య అందించడానికి ప్రపంచవ్యాప్తంగా 2030 నాటికి సుమారు 3.11 కోట్ల మంది కొత్త ఉపాధ్యాయులు అవసరమవుతారని నివేదిక తెలిపింది. ఈ సెకండరీ విద్యకు సంబంధించి సబ్ సహారా ఆఫ్రికా దేశాలకు 1.06 కోట్ల మందికిపైగా ఉపాధ్యాయులు అవసరం. భారత్‌తో పాటు ఇతర దేశాలు ఉన్న దక్షిణాసియాకు 67.16 లక్షల మంది, మధ్య ఆసియాకు 6.51 లక్షల మంది కొత్త ఉపాధ్యాయులు అవసరం అని అంచనా వేసింది. కొత్తగా నియమించాల్సిన ఉపాధ్యాయుల్లో 58 శాతం మంది ఇప్పటికే వృత్తిలో ఉన్న వారు ఉద్యోగాలు వదిలి వెళ్లడం వల్ల ఏర్పడే ఖాళీలను భర్తీ చేసేందుకే అవసరం అవుతాయని యునెస్కో తెలిపింది. తక్కువ వేతనాలు, అధిక పనిభారం, వృత్తిపరంగా తగినంత గౌరవం లేకపోవడం వంటి అంశాలు ఉపాధ్యాయులు ఉద్యోగాలు వదిలివెళ్లడానికి కారణాలుగా నివేదిక ప్రస్తావించింది. 2024లో ఒక సర్వే ప్రకారం ప్రపంచంలోని 75 శాతం దేశాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో 40 శాతం కంటే తక్కువ మంది మాత్రమే తమ వృత్తికి సమాజంలో గౌరవం ఉందని భావిస్తున్నారు. వృత్తికి గౌరవం లభిస్తున్నప్పుడు ఉపాధ్యాయులు వచ్చే ఐదేళ్లలో ఉద్యోగాన్ని వదిలే అవకాశం 10 శాతానికిపైగా తగ్గుతుందని నివేదిక పేర్కొంది. వివిధ దేశాల్లో ఉపాధ్యాయులకు అందుతున్న నెలవారీ వేతనాల్ని కూడా యునెస్కో రిపోర్ట్ పోల్చింది. 2015 డాలర్ విలువ ఆధారంగా, 2023 గణాంకాల ప్రకారం ఖతార్‌లో ఉపాధ్యాయులకు నెల జీతం సుమారు రూ. 97,164 గా ఉంది. నేపాల్‌లో ఇది రూ. 26321 గా ఉంది. భారత్‌కు సంబంధించి 2019 డేటా ప్రకారం ఉపాధ్యాయుల సగటు నెల వేతనం రూ. 25,232 గా ఉంది. ఇక్కడ కూడా 40 శాతం దేశాల్లో ఉపాధ్యాయులకు వారి అర్హతలకు తగిన వేతనాలు అందట్లేదని నివేదిక గుర్తించింది.

**భారత్‌లో 11 లక్షలకుపైగా ఉపాధ్యాయుల కొరత**

భారత్‌లోని స్కూళ్లలో ప్రీ ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు 11 లక్షలకుపైగా ఉపాధ్యాయుల కొరత ఉందని యునెస్కో గత నివేదిక తెలిపింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉందని తెలిపింది. యూపీ, మధ్యప్రదేశ్, బిహార్, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల్లో టీచర్ల కొరత ఎక్కువగా ఉన్నట్లు వివరించింది.

# ఆరోగ్యంగా ఉండాలంటే జీవనశైలిలో మార్పులు అవసరం

## సరైన ఆహారం, వ్యాయామం, నిద్రతో రోగనిరోధక శక్తి పెరుగుతుంది

నేటి బిజీ జీవితంలో అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. ఒత్తిడి, చెడు ఆహారపు అలవాట్లు, నిద్రలేమి, వ్యాయామం లేకపోవడం వంటి కారణాల వల్ల అనేక వ్యాధుల బారిన పడుతున్నాయి. కాబట్టి ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలంటే జీవనశైలిలో కొన్ని మార్పులు తప్పనిసరి నిపుణులు సూచనున్నారు.



### సరైన ఆహారం తీసుకోండి

ఆరోగ్యానికి పునాది సరైన ఆహారం. జంక్ ఫుడ్, ఎక్కువ నూనె, వేయించిన విందులను తగ్గించాలి. పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, పప్పులు, పాల వంటి పోషకాలు సమృద్ధిగా ఉండే ఆహారం తీసుకోవాలి.



### నిత్యం వ్యాయామం చేయండి

రోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం వల్ల బరువు నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. మానసిక ఒత్తిడి తగ్గుతుంది. నడక, యోగా, ప్రాణాయామం లాంటి వ్యాయామాలు ఎంతో ఉపయోగకరం.



### తగినంత నిద్రపోండి

రోజుకు 7 నుండి 8 గంటల నిద్ర అవసరం. నిద్రలేమి వల్ల రోగనిరోధక శక్తి తగ్గి, మధుమేహం, రక్తపోటు వంటి సమస్యలకు దారి తీస్తుంది. కాబట్టి సమయానికి నిద్రపోవడం అలవాటు చేసుకోవాలి.



### ఎక్కువ నీరు తాగండి

శరీరంలో విషపదార్థాలు బయటకు వెళ్లాలంటే నీరు ఎంతో అవసరం. రోజుకు 8–10 గ్లాసుల నీరు తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. దీనితో చర్మం కూడా ఆరోగ్యంగా ఉంటుంది.



### రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాలు



**నిమ్మకాయ, ఉసిరి:** విటమిన్ C సమృద్ధిగా ఉంటుంది.



**అల్లం, వెల్లుల్లి:** ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తాయి.



**పసుపు:** శరీరంలో వాపు తగ్గిస్తుంది.



**పచ్చి కూరగాయలు:** విటమిన్లు, మినరల్స్ అందిస్తాయి.



**పప్పులు, గింజలు:** ప్రోటీన్, శక్తిని ఇస్తాయి.

### ఈ అలవాట్లకు దూరంగా ఉండండి

- ✗ జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్
- ✗ ధూమపానం, మద్యపానం
- ✗ అధిక ఒత్తిడి
- ✗ అతి మొబైల్ వాడకం
- ✗ అనియమిత నిద్ర



### మనసు ఆరోగ్యంగా ఉండాలి

ఆరోగ్యానికి శరీరంతో పాటు మనసు ఆరోగ్యం కూడా ముఖ్యం. కుటుంబంతో సమయం గడపడం, ఇష్టమైన పనులు చేయడం, ధ్యానం చేయడం వలన మానసిక ప్రశాంతత లభిస్తుంది.



**ఆరోగ్యంగా ఉండటం మన చేతుల్లోనే ఉంది..**

**ఈరోజే మంచి అలవాట్లతో కొత్త జీవితం ప్రారంభించండి!**

# సంపాదకీయం

## అమెరికా చలిమంటలకు ఏ చమురు అనర్హం!

అవకాశవాదం... అమెరికా.. ఈ రెండిటినీ విడదీసి చూడటం అసాధ్యం. ప్రపంచానికి ఎన్ని ఆదర్శాలను అమెరికా చెప్పిందో అంతకుమించి అవకాశవాదాలనూ ప్రదర్శించింది. స్వేచ్ఛా జీవితాన్ని గడపటానికీ, ఆనందాన్ని అనుభవించటానికీ పుట్టుకతోనే మనిషికి కొన్ని హక్కులు ఉంటాయని చాలా గొప్పగా తన స్వాతంత్ర్య ప్రకటనలో చెప్పిన అమెరికా దాన్ని ఏనాడూ పాటించలేదు. ఆఫ్రికా నుంచి కొనుగోలు చేసి అమెరికాకు తెచ్చిన లక్షలాది నల్లజాతీయులకు ఆ హక్కులను ఇవ్వాలన్న ఆలోచన రాలేదు. బానిసత్వాన్ని సహజసిద్ధమైన వ్యవస్థగా ఆమోదించి దశాబ్దాలపాటు దాన్ని అమలుచేసింది. 1965 వరకూ నల్లజాతీయులకు సమానహక్కులను ఇవ్వలేదు. అట్లాంటిక్ తీరం నుంచి పసిఫిక్ తీరం వరకూ దేశాధికారాన్ని విస్తరించే క్రమంలో వందలాది ఆదిమ తెగలను హరించివేసింది. ప్రజాస్వామ్య రాజకీయాలనూ, వ్యక్తి స్వేచ్ఛనూ, ప్రైవేటు వ్యాపారాలనూ ప్రపంచమంతా విస్తరించటమే తన లక్ష్యాలని చెబుతూ అనేక దేశాల్లో నియంతృత్వ ప్రభుత్వాలకు వెన్నుదన్నుగా నిలిచింది. మత, ఛాందసవాద సమూహాలను ప్రోత్సహించింది. ప్రపంచ ప్రయోజనాల పేరుతో నిన్నటి దాకా తప్పు.. తప్పు.. అని చెప్పి.. ఒక్కరోజులోనే దాన్ని ఒప్పు.. ఒప్పు అనగలిగిన అవకాశవాద నేర్పరితనం అమెరికాకు వెన్నతో పెట్టిన విద్య. రష్యా నుంచి పెద్దఎత్తున చమురు కొనుగోలు చేయనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ఘనంగా చేసిన ప్రకటనే ఇందుకు నిదర్శనం. నాలుగేళ్లకు పైగా సాగుతోన్న రష్యా--ఉక్రెయిన్ యుద్ధంతో ప్రపంచమే అట్టుడికిపోతోంది. రష్యాది దురాక్రమణగా భావించిన అమెరికా ఎన్ని ఆంక్షలు విధించాలో అన్నీ విధించింది. ఆ దేశం నుంచి చమురు కొంటున్న దేశాలను అదిరించి బెదిరించి లొంగదీసుకుంది. భారత్ కూడా ఒకదశలో రష్యా నుంచి కొనుగోళ్లను దాదాపుగా ఆపివేసింది. రష్యాతో లావాదేవీలను నడిపే దేశాలపై దిగుమతి సుంకాలనూ అమెరికా పెద్దఎత్తున విధించింది. ఉక్రెయిన్ సార్వభౌమత్వాన్ని కాపాడే పేరుతో విదేశాల్లో ఉన్న రష్యా ఆస్తులనూ స్తంభింపచేసింది. ఇంతటి శత్రుపూరిత వైఖరిని అతి తేలికగా మార్చుకుని అవకాశవాదంలో తనకు సాటిలేదనే విషయాన్ని అమెరికా మరోమారు స్పష్టంచేసింది. ఇలాంటి అవకాశవాదాన్ని దృష్టిలో ఉంచుకుని అమెరికా నిర్వాకాలపై గతంలో లోతైన విశ్లేషణలూ, కవిత్వాలూ చాలానే వచ్చాయి. 1961లో మహాకవి శ్రీశ్రీ కూడా ఆనాటి అమెరికా అధ్యక్షుడు కెన్నడీని ఉద్దేశిస్తూ కవిత రాశారు. 'అరువులిచ్చి కరువు తెచ్చి.. రుణంపెట్టి రణం తెచ్చి.. జనంధనం ఇంధనమై.. చరణ కరాబంధనమై.. జనన జరా మరణ దురాక్రమణల సంగ్రంథనమై.. ఒకనాడోహో అనిపించుక తిరిగిన.. ధనికవాద మికపై వెగటై జిగటై..' అంటూ ఆనాడు శ్రీశ్రీ రాసిన కవితలో కొన్ని పంక్తులు ఇప్పటికీ బాగా సరిపోతాయి. ట్రంప్ హయాంలో అమెరికా ధనికవాదం వెగటై.. జిగటై గతంలో ఎన్నడూ లేనంతగా అసహ్యం పుట్టిస్తోంది. ఒకప్పటి అమెరికా అధ్యక్షులైన అబ్రహం లింకన్, జాన్.ఎఫ్.కెన్నడీ లాంటి వారు వ్యక్తంచేసిన ఆదర్శ అభిప్రాయాలకు ప్రభావితమైన ప్రజాస్వామ్య ప్రియులు చాలామందే ఉండేవారు. ట్రంప్ లాంటి వాళ్లకు అట్లాంటివేవీ లేవు కనుక ప్రతి విధానమూ, ప్రతి ప్రకటనా ఇప్పుడు వెగటుగానే అనిపిస్తోంది. అన్నింట్లోనూ అమెరికా ప్రయోజనాలకే పెద్దపీట వేస్తామనీ, అందుకు అడ్డుగా ఉన్న అంతర్జాతీయ చట్టాలనూ, సంస్థలనూ, ఒప్పందాలనూ కాలరాస్తామని స్వయంగా అమెరికా అధ్యక్షుడే చెబుతుంటే నాగరీక మనుషులు సహించలేరు. వేల సంవత్సరాల సంస్కృతులు కలిగి, సుదీర్ఘ చరిత్రలో మానవాళి అభివృద్ధికి ఎంతో దోహదం చేసిన చైనా, భారత్ లాంటి దేశాల్లో గతం గురించి సమగ్ర అవగాహన పెరుగుతున్న కొద్దీ అమెరికాపై అసహనం ఎక్కువవుతుందే తప్ప తగ్గదు.

అమెరికా మద్దతు లేకపోతే రష్యా--ఉక్రెయిన్ యుద్ధం ఇంతకాలం కొనసాగి ఉండేది కాదు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రజాస్వామ్యవాది కాదు. ఆ దేశంలో ప్రజాస్వామ్య రాజకీయాలూ లేవు. నియంతల మనుగడకూ కొన్ని అంశాలు.. ముఖ్యంగా జాతి ప్రయోజనం, గౌరవం, భద్రత పేరుతో కూడినవి.. చాలా బాగా ఉపయోగపడతాయి. అమెరికా సారథ్యంలోని నాటో కూటమి స్వార్థం, అహంకారంతో వేసిన తప్పటడుగులు రష్యాను ఉక్రెయిన్ మీదకు ఉసిగొల్పేలా చేయగలిగాయి. జర్మనీ ఏకీకరణ (1990) సందర్భంగా నాటో విస్తరణ ఒక్క అంగుళం కూడా అదనంగా ఉండదని ఆనాటి సోవియట్ యూనియన్ అధ్యక్షుడైన మిఖాయిల్ గోర్బచెవ్‌కు అమెరికా హామీ ఇచ్చింది. ఈ హామీ మేరకే జర్మనీ ఏకీకరణ సాఫీగా సాగటానికి సోవియట్ యూనియన్ సహకరించింది. ఆ తర్వాత కొద్దికాలానికే సోవియట్ యూనియన్ (1991 డిసెంబర్ 26) పతనమైంది. రష్యా సహా 15 దేశాలు విడివిడిగా ఏర్పాటయ్యాయి. వీటిల్లో 9 దేశాలు క్రమంగా నాటోలో చేరిపోయాయి. ఒక్క అంగుళం హామీ అలా గాల్లో కలిసిపోయింది. రష్యాలో 2000 సంవత్సరం వరకూ ఆర్థికంగా అల్లకల్లోల పరిస్థితులే ఉన్నాయి. వీటికీ ఒక రకంగా అమెరికాయే కారణం. దశాబ్దాల పాటు కొనసాగిన ప్రభుత్వ నియంత్రిత ఆర్థిక వ్యవస్థను ఒక్కపెట్టున ప్రైవేటుపరం చేయటంతో పరిస్థితులు గాడితప్పాయి. ప్రభుత్వ సంస్థలనూ, కంపెనీలనూ కారుచౌకగా ప్రైవేటు రంగానికి కట్టబెట్టారు. అన్నిటినీ మార్కెట్‌కే వదలివేయటంతో ధరలూ, నిరుద్యోగమూ విజృంభించాయి. బ్లాక్‌మార్కెట్ సర్వసాధారణమైంది. విద్య, వైద్యరంగం, ప్రాథమిక సౌకర్యాల్లో ప్రభుత్వ పెట్టుబడులు తగ్గిపోవటంతో జీవన ప్రమాణాలు క్షీణించాయి. ప్రైవేటురంగంతో పోటీ పెరిగి రష్యా అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందన్న జోస్యాలు ఏ రకంగానూ నిజంకాలేదు. ఒకరకంగా అరాచకమే ప్రబలిపోయింది. అట్లా అమెరికా ప్రభుత్వమూ, ఆ దేశ మేధావులూ సూచించిన విధానాలు అస్తవ్యస్త పరిస్థితులకే దారితీశాయి. పుతిన్ అధికారాన్ని చేజిక్కించుకోటానికి అవే కారణమయ్యాయి. ఆ నేపథ్యంలోనే రష్యాకు మళ్లీ ఒకనాటి వైభవాన్ని తీసుకువస్తానన్న పుతిన్ వాగ్దానాలు ప్రజలపై ప్రభావాన్ని కలగచేశాయి. ఒక భాష, ఒక మతం, ఒక జాతి (జ్ఫ్టఅఱఎ జశీఎఎబఅఱఎ) దేశ అస్తిత్వానికి పునాదిగా ఉన్నచోట భావోద్వేగాలను రెచ్చగొట్టటం తేలిక. రష్యాకు చుట్టూ ప్రమాదం ముంచుకొస్తోందన్న పుతిన్ ప్రచారానికి ఆ ఉద్వేగాలు తోడ్పడ్డాయి. ఉక్రెయిన్, జార్జియాలు కూడా భవిష్యత్తులో నాటోలో చేరతాయన్న ప్రకటనతో (2008) రష్యాలో భయాలు మరింత తీవ్రమయ్యాయి. ఇక అక్కడి నుంచి ఉక్రెయిన్‌పై రష్యా బాగా దృష్టి పెట్టింది. రష్యాకు అనుకూలంగా ఉండే ఉక్రెయిన్ అధ్యక్షుడు విక్టర్ యూనుకోవిట్ అధికారాన్ని కోల్పోవటంలో అమెరికా, పశ్చిమ యూరప్ దేశాల పాత్ర చాలా ఉంది. మైదాన్ విప్లవం పేరుతో ఉక్రెయిన్‌లో జరిగిన రాజకీయ పరిణామాలకు అమెరికా పూర్తిగా సహకరించింది. ఆ వెంటనే క్రిమియాను రష్యా ఆక్రమించింది. ఉక్రెయిన్‌లోని రష్యా సరిహద్దు ప్రాంతాల్లో తిరుగుబాట్లను పోత్సహించింది. చివరికి 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై ప్రత్యక్ష యుద్ధానికి దిగింది. ఉక్రెయిన్‌కు యుద్ధ సహాయం కింద అమెరికా ఈ ఏడాది మార్చివరకూ రూ.12 లక్షల కోట్లను ఖర్చుపెట్టింది. మొత్తంగా రూ.17 లక్షల కోట్లు వ్యయం అవుతాయని లెక్కలుకట్టింది. ఇవిగాక ప్రపంచ బ్యాంకు నుంచి ఉక్రెయిన్‌కు రూ.1.90 లక్షల కోట్లను రుణంగా ఇప్పించింది. యూరోపియన్ యూనియన్ (ఈయూ) మరో రూ.22 లక్షల కోట్లను ఉక్రెయిన్ యుద్ధానికి ఖర్చు చేస్తోంది. అంటే అమెరికా, ఈయూ కలిసి దాదాపు రూ.40 లక్షల కోట్లను వెచ్చిస్తున్నాయి. ఉక్రెయిన్ తటస్థ దేశంగా ఉంటుందనీ, నాటో కూటమిలో చేర్చుకునేది లేదనీ స్పష్టంచేయకుండా, నాలుగున్నర ఏళ్ల నుంచీ దౌత్యపరమైన చొరవను ప్రదర్శించకుండా, లక్షల మరణాలకూ, భౌతిక ఆస్తుల విధ్వంసానికి అమెరికాయే ప్రధానంగా ప్రత్యక్ష, పరోక్ష కారణమైంది. ఇంతగా కకావికలు చేసి మధ్యంతర ఎన్నికల్లో గెలవటానికి రష్యా చమురు కొనుగోలునే అస్త్రంగా చేసుకుని రాజకీయంగా దిగజారిపోతున్న ప్రతిష్ఠను కాపాడుకోటానికి ట్రంప్ ప్రయత్నిస్తున్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం అవసరమైతే మళ్లీ రష్యా చమురు అమ్మకాలపై నిషేధాన్ని విధించొచ్చు. యుద్ధం వల్ల ఇప్పటికే జరిగిన ప్రాణనష్టం లక్షల్లో ఉంది. అనధికార అంచనాల ప్రకారమే ఇరు దేశాలకు చెందిన 6 లక్షల మంది సైనికులు మరణించారు. ఇందులో రష్యను సైనికులే నాలుగున్నర లక్షల దాకా ఉండొచ్చు. పౌరులు 20 వేల మంది చనిపోయి ఉంటారన్నది అంచనా. గాయపడిన వాళ్లు 15 లక్షల దాకా ఉండొచ్చు. ఆస్తుల విధ్వంసం, ఆర్థిక వ్యవస్థకు ఇతరత్రా జరిగిన నష్టం ఉక్రెయిన్‌లోనే రూ.82 లక్షల కోట్లు ఉంటుంది. యుద్ధం ముగిస్తే ఆ దేశంలో పునర్ నిర్మాణానికి రూ.56 లక్షల కోట్లు ఖర్చుపెట్టాల్సి వస్తుంది. ఇక రష్యాలో జరిగిన నష్టం గురించి అంచనాలు బయటకు రావటం లేదు. ఉక్రెయిన్‌తో పోల్చితే అది నాలుగో వంతే ఉండొచ్చు. ఈ శతాబ్దంలో అమెరికా ప్రత్యక్షంగా యుద్ధాలు చేసిన చోటా (ఆఫ్ఘనిస్థాన్, ఇరాక్), పరోక్షంగా యుద్ధాలను రగిల్చిన చోటా ఎక్కడా శాంతిని నెలకొల్పిన దాఖలాల్లేవు.

# ఇకనైనా ఇథనాల్, కోకాకోలా, డేటా సెంటర్లకు నీళ్లు ఆపండి!



రాష్ట్రంలో ఈ ఏడాది ఖరీఫ్ వ్యవసాయాన్ని ఎల్‌నినో తీవ్రంగా దెబ్బతీసింది. వర్షాభావం, అడుగంటిపోతున్న భూగర్భ జలాలు, ఖాళీ అవుతున్న రిజర్వాయర్లు రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితులను సృష్టిస్తున్నాయి. ఇప్పటికే పెసర, మినుము, సోయాబీన్ వంటి పంటలు కోతకు వస్తుండగా, మిగిలిన పంటలు నీరందక ఎండిపోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో బావులు, బోర్లు ఎండిపోవడంతో పాటు విద్యుత్ కోతలు సర్వసాధారణమయ్యాయి. యూనిట్‌కు పది రూపాయలు చెల్లించి కొందామన్నా మార్కెట్‌లో విద్యుత్ లభించని పరిస్థితి ఉందని ప్రభుత్వమే ప్రకటించడం పరిస్థితుల తీవ్రతకు అద్దం పడుతోంది. రాష్ట్ర వ్యవసాయానికి ఆధారమైన నైరుతి రుతుపవనాల కాలంలో వర్షపాతం తీవ్రంగా పడిపోయింది. ఈ రుతుపవనాల సాధారణ వర్షపాతం 740.6 మిల్లీమీటర్లు కాగా, గత సంవత్సరం జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు 988.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కానీ ఈ ఏడాది అదే కాలంలో 615.5 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 16 జిల్లాలు మాత్రమే సాధారణ వర్షపాతాన్ని నమోదు చేయగా, ఏకంగా 17 జిల్లాల్లో 20శాతం నుంచి 59 శాతం వరకు లోటు వర్షపాతం నమోదైంది. గతేడాది సెప్టెంబర్ 30 నాటికి రాష్ట్రంలోని ప్రధాన రిజర్వాయర్లలో 848.77 టీఎంసీల నీరు ఉండగా, ఈ ఏడాది అది 475.57 టీఎంసీలకు పడిపోయింది.

ఉపరితల నీటి లభ్యత తగ్గడంతో రైతులు బోర్లపై విపరీతంగా ఆధారపడ్డారు. దీనికి తోడు నీటి వినియోగం ఎక్కువగా ఉండే వరి, పత్తి పంటలను విస్తృతంగా సాగు చేయడంతో భూగర్భ జలాలు పాతాళానికి పడిపోయాయి. రాష్ట్రవ్యాప్తంగా సగటు భూగర్భ జలమట్టం గత ఏడాది ఆగస్టులో 5.78 మీటర్లు ఉండగా, ఈ ఏడాది ఆగస్టు నాటికి 7.87 మీటర్లకు పడిపోయింది. ఈ ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగు విస్తీర్ణం కూడా తగ్గింది. రాష్ట్ర సాధారణ సాగు విస్తీర్ణం 1,32,38,446 ఎకరాలు కాగా, ఈసారి 1,25,85,426 ఎకరాలకు పరిమితమైంది. వరి సాధారణ సాగు విస్తీర్ణం 65,95,645 ఎకరాలు కాగా, గతేడాది ఖరీఫ్‌లో 67,33,484 ఎకరాల్లో సాగై, ఈసారి 56,79,969 ఎకరాలకు అంటే దాదాపు 9 లక్షల ఎకరాలకు పైగా తగ్గింది. ధాన్యాల మొత్తం సాగు విస్తీర్ణం 72,48,771 ఎకరాలకు గాను 63,12,526 ఎకరాల్లో (87శాతం) మాత్రమే సాగైంది. నూనెగింజల సాగు 4,47,585 ఎకరాల సాధారణ విస్తీర్ణానికి గాను 3,96,597 ఎకరాలకు పరిమితమైంది.

రాబోయే యాసంగి (రబీ) సీజన్‌లో వరి వంటి నీరు ఎక్కువగా అవసరమయ్యే పంటలను సాగు చేయడం తీవ్ర ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నీటి లభ్యతను బట్టి డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతుల ద్వారా తక్కువ నీటితో పండే జొన్న, సజ్జ, రాగి వంటి చిరుధాన్యాలు, శనగ, పెసర వంటి పప్పుధాన్యాలు, ఆముదం, వేరుశనగ వంటి నూనెగింజల ఆరుతడి పంటలను మాత్రమే వేయాలి. మరోవైపు ప్రభుత్వం శాస్త్రీయ అవగాహన లేకుండా ప్రోత్సహిస్తున్న ఆయిల్ పామ్ సాగు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి. ఒక ఆయిల్ పామ్ చెట్టుకు రోజుకు 250 నుంచి 300 లీటర్ల నీరు, ఏటా 1500 నుంచి 1800 మి.మీ వర్షపాతం అవసరం. కరువు సమయంలో కొత్తగా ఆయిల్ పామ్ నాటితే 90శాతానికి పైగా లేత మొక్కలు ఎండిపోయే ప్రమాదం ఉంది. ఈ క్లిష్ట సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కరువు మండలాలను ప్రకటించి, కేంద్రానికి నివేదికలు పంపి ఎన్‌డీఆర్‌ఎఫ్ నిధులతో పాటు రాష్ట్ర బడ్జెట్ నుంచి నిధులు కేటాయించాలి. ఇతర మౌలిక వసతుల కాంట్రాక్టర్లకు ఇచ్చే నిధులను కరువు పీడిత గ్రామాలకు మళ్లించాలి. రాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని వెంటనే అమలులోకి తేవాలి. ఖరీఫ్‌లో సగటు దిగుబడులు పడిపోయిన రైతులందరికీ బీమా పథకం కింద నష్ట పరిహారం అందించాలి. గత ఆరు సీజన్లుగా పంటల బీమా పథకం లేక రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ పథకం ప్రయోజనాలను పొందడానికి వీలుగా కౌలు రైతులను కూడా ప్రభుత్వం తక్షణమే గుర్తించాలి. ఈ సీజన్‌లో పంటల సగటు దిగుబడులు బాగా తగ్గిన రైతులతో పాటు కూరగాయల రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి. కౌలు రైతులతో సహా, పంటలు ఎండిపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి. వరి, పత్తి లాంటి ప్రధాన పంటలకు 2026లో స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం నిర్ణయించిన రుణ పరిమితిలో 50శాతం వరకూ రైతులకు పరిహారంగా అందించాలి. కౌలు రైతుల గుర్తింపు కోసం 2011 అధీకృత సాగుదారుల చట్టాన్ని అమలు చేయాలి. వ్యవసాయంలో కీలకపాత్ర పోషిస్తున్న మహిళా రైతులను గుర్తించడానికి మహారాష్ట్ర తరహాలో ప్రత్యేక చట్టాన్ని తేవాలి. పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలకు మద్దతు ధర దక్కేలా ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి. యాసంగికి ఆరుతడి విత్తనాలను ఉచితంగా సరఫరా చేయాలి. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడడంతో పాటు పశువుల మేతను సరఫరా చేయాలి. వలసలను నివారించడానికి ఉపాధి హామీ పనులను తక్షణమే విస్తృతంగా ప్రారంభించాలి. ఎక్కువ మందికి పనులు కల్పించడానికి వీలుగా చిన్న, సన్నకారు రైతులకు, గ్రామీణ మౌలిక వసతులైన గిడ్డంగులు, డ్రయ్యింగ్ యార్డులు, స్కూల్ భవనాలు, లాంటి మౌలిక వసతుల మేలు జరిగేలా ఈ సీజన్‌లో ఉన్న ప్రత్యేక పరిస్థితి దృష్ట్యా కొత్త పనులను ఉపాధి హామీ పథకానికి జోడించాలి. రైతుల, స్వయం సహాయక బృందాల బ్యాంకు అప్పుల వాయిదాలను ప్రభుత్వం ఒక ఏడాది పాటు వాయిదా వేసి, వడ్డీలను మాఫీ చేయాలి. ఇప్పటికీ మిషన్ భగీరథ పథకం గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాలలో పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు. చాలా చోట్ల ఈ ప్రాంతాల ప్రజలకు తాగునీరు అందడం లేదు. మిషన్ భగీరథ పూర్తి స్థాయి మంచి నీటి పథకం. ఈ పథకం అమలులోని సమస్యలను పరిష్కరించడానికి, తగిన స్థాయిలో తాగునీటిని ప్రజలకు సరఫరా చేయడానికి ప్రభుత్వం పూనుకోకపోవడం వల్ల, ప్రజలు ఎంతో డబ్బు వెచ్చించి నీటిని కొనుగోలు చేస్తున్నారు. ఇది ఆయా కుటుంబాలపై పెద్ద ఆర్థిక భారాన్ని మోపుతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా, ప్రాజెక్టులలో నీటి కొరత ఉన్నందున మిషన్ భగీరథ నీటిని ఇథనాల్, కోకాకోలా, డేటా సెంటర్లు వంటి పరిశ్రమలకు మళ్లించకుండా, కేవలం ప్రజల తాగునీటికి, ఆరుతడి పంటలకు మాత్రమే వినియోగించాలి

# కక్షసాధింపులో 'బతుకమ్మ' బలి!



తెలంగాణ ఉద్యమంలో అస్తిత్వ పతాకగా నిలిచిన బతుకమ్మపై ఉద్యమ ద్వేషులైన కాంగ్రెస్ పాలకులు వారి సహజ రీతిలోనే వివక్ష చూపిస్తున్నారు. ఈ పండుగకు సిరిసిల్ల నేతన్నలకు కనీసం చీరల ఆర్డర్లు కూడా సరిగా ఇవ్వకపోవడంతో కార్మిక కుటుంబాలు ఆకలికేకలతో అల్లాడుతున్నాయి. కనిపించిన దేవుళ్ల పేర్లన్నీ వాడుకొని రాజకీయం చేసే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, తెలంగాణ ఆడబిడ్డల ఘనమైన పండుగ బతుకమ్మకు సరైన ఏర్పాట్లు చేయడం చేతకావడం లేదా? లేదం టే, బతుకమ్మ ఆటపాటల్లో కూడా వినాయకచవితి పండుగలాగే ఊరూరా కేసీఆర్ గానమే వినిపిస్తుందనే భయమా? అని ప్రజల్లో చర్చ జరుగుతున్నది. స్వరాష్ట్ర కల సాకారమైన ఆత్మగౌరవ ప్రతీక. పరాయి పాలకుల గడ్డపై, ఆంధ్రా వలస పాలనలో అణచివేతకు గురైనా మన అస్తిత్వాన్ని చాటుకోవడానికి, ఉద్యమకాలంలో ఇదే బతుకమ్మ తెలంగాణ అస్తిత్వ పతాకమై నిలిచింది. ఆనాడు ఉద్యమంలో వీధివీధినా పూల సింగిడిలై కదిలిన ఆడబిడ్డలు, స్వయంపాలన కాంక్షను ఈ పండుగ ద్వారానే చాటారు. కేసీఆర్ నాయకత్వంలోని గులాబీ సైన్యం ఈ పండుగకు బ్రాండ్ అంబాసిడర్‌గా ముందుండి నిలిచింది. తెలంగాణ సంస్కృతి, బతుకమ్మ విశిష్టతను గల్లీ నుంచి ఢిల్లీ దాటించి లండన్, అమెరికా మీదుగా దుబాయ్ బుర్జ్ ఖలీఫా స్క్రీన్ల వరకు చేర్చి, అంతర్జాతీయ స్థాయిలో బతుకమ్మకు ఒక సగర్వమైన గుర్తింపును తెచ్చింది బీఆర్ఎస్ శ్రేణులే. స్వరాష్ట్రంలో అధికారం మార్పిడి జరిగి, కాంగ్రెస్ పాలకులు గద్దెనెక్కిన తర్వాత నుంచి కనిపిస్తున్న దృశ్యాలు ప్రతీ తెలంగాణవాసి గుండెను రగిలిస్తున్నాయి. అధికార పార్టీకి తెలంగాణ సంస్కృతి అన్నా, ఇక్కడి సంప్రదాయాలన్నా ఎంతటి చులకన భావమున్నదో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైఖరి చూస్తే స్పష్టమవుతున్నది. బతుకమ్మ పండుగను తాము ఎంత ఘనంగా నిర్వహించినా, అది తెలంగాణ వాదానికి, బీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు లబ్ధి చేకూరుస్తుందనే అక్కసుతో, తీవ్రమైన రాజకీయ ద్వేషంతోనే రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోవడం లేదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేండ్ల పాలనలో కోటి మందికిపైగా ఆడబిడ్డల ఇంటికి 'బతుకమ్మ కానుక'గా రేషన్ షాపుల ద్వారా వారం రోజుల ముందే చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టి, పూర్తి చేసేవారు. వందలాది రంగులు, అద్భుతమైన డిజైన్లతో ఒక కుటుంబంలో అన్నగా, తమ్ముడిగా ముఖ్యమంత్రి కేసీఆర్ పంపే ఆ చీరల కోసం మహిళలు ఎంతగానో ఎదురుచూసేవారు. కానీ నేడు, ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో బతుకమ్మ కానుకలపై కక్షసాధింపు చర్యలు మొదలయ్యాయి. ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని బజారుకీడుస్తూ, చీరల పంపిణీని నిలిపివేసి, బతుకమ్మపై తమకున్న వివక్షను బట్టబయలు చేసుకున్నారు. నాడు బతుకమ్మ చీరల ఆర్డర్ల వల్ల సిరిసిల్ల పవర్‌లూమ్ రంగానికి, పోచంపల్లి చేనేత కార్మికులకు రూ.350 కోట్లకు పైగా బడ్జెట్‌తో నిరంతరాయంగా ఉపాధి లభించేది. ఆ మగ్గాల చప్పుడు నేతన్నల ఇండ్లల్లో సంక్రాంతి సంబురాన్ని నింపేది. కానీ నేడు కాంగ్రెస్ సర్కార్ నేతన్నలకు పాత బకాయిలు చెల్లించకుండా, కొత్త ఆర్డర్లు ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నది. సిరిసిల్ల నేతన్నలను బతుకమ్మ చీరల నెపంతో రోడ్డున పడేసి, సూరత్ కంపెనీలకు మేలు చేసేలా కాంగ్రెస్ నాయకులు వ్యవహరించడం వెనుక ఉన్న కుట్రలేమిటో ప్రజలంతా గమనిస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో బతుకమ్మను రాష్ట్ర పండుగగా ప్రకటించి, సాంస్కృతిక శాఖ ద్వారా ప్రతి ఏటా కోట్ల రూపాయల నిధులను నేరుగా జిల్లాలకు, గ్రామ పంచాయతీలకు కేటాయించేవారు. హైదరాబాద్ నగరంలోని ప్రధాన చెరువులు, రాష్ట్రంలోనే వేలాది నిమజ్జన ప్రాంతాలన్నీ విద్యుత్తు వెలుగులతో, అద్భుతమైన మౌలిక వసతులతో, క్యూలైన్లతో వైభవంగా వెలిగిపోయేవి. బీఆర్ఎస్ హయాంలో బతుకమ్మను రాష్ట్ర పండుగగా ప్రకటించి, సాంస్కృతిక శాఖ ద్వారా ప్రతి ఏటా కోట్ల రూపాయల నిధులను నేరుగా జిల్లాలకు, గ్రామ పంచాయతీలకు కేటాయించేవారు. హైదరాబాద్ నగరంలోని ప్రధాన చెరువులు, రాష్ట్రంలోనే వేలాది నిమజ్జన ప్రాంతాలన్నీ విద్యుత్తు వెలుగులతో, అద్భుతమైన మౌలిక వసతులతో, క్యూలైన్లతో వైభవంగా వెలిగిపోయేవి. కానీ నేడు ఆ చెరువుల్లో కనీసం గుర్రపుడెక్కను తీయడానికి, వీధి దీపాలు ఏర్పాటు చేయడానికి కూడా స్థానిక సంస్థల వద్ద నిధులు లేకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి. అనవసరమైన పనులకు వేల కోట్లాది రూపాయలను కేటాయిస్తున్న కాంగ్రెస్ సర్కార్, బతుకమ్మ పండుగ నిర్వహణకు బడ్జెట్ విడుదల చేయకుండా చేతులెత్తేసి, తెలంగాణ పరువు తీసింది. ఢిల్లీ పాలకుల కనుసన్నల్లో నడిచే కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ మట్టి వాసన, ఇక్కడి అస్తిత్వ పండుగల విలువ తెలియకపోవడంలో ఆశ్చర్యం లేదు. కానీ, కేసీఆర్‌పై ఉన్న రాజకీయ కక్షను తెలంగాణ పౌరుల ఆత్మగౌరవమైన బతుకమ్మ పండుగపై చూపించడం అత్యంత దుర్మా ర్గం. ఈ వివక్షను తెలంగాణ సమాజం అంతా గమనిస్తున్నది. మన సంస్కృతిని గౌరవించని రాష్ట్ర పాలకులకు, మన పండుగలను అవమానించే ఈ శక్తులకు ఈ గడ్డపై పుట్టిన ప్రతి ఆడబిడ్డ, ప్రతి నేతన్న రాబోయే రోజుల్లో తమ ఓ టుహక్కు రూపంలో బుద్ధి చెప్పడం ఖాయం.

## ఓల్డ్ రామంతపూర్ మహాకాళి అమ్మవారి ఆలయ అర్చకులకు నూతన వస్త్రాల పంపిణీ



**రామంతాపూర్,అక్టోబర్18(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఓల్డ్ రామంతపూర్‌లో కొలువుదీరిన శ్రీమహాకాళి అమ్మవారి ఆలయంలో అర్చకులకు నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.గత ఐదు రోజులుగా అమ్మవారిని వివిధ రకాలుగా అలంకరిస్తూ,భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులకు ఆవులగడ్డ వంశీ యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఆవుల గడ్డ శ్రీనివాస్ యాదవ్ లు నూతన వస్త్రాలను అందజేసి తన ఆధ్యాత్మిక సేవాభావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా గత ఐదు రోజులుగా అహర్నిశలు శ్రమిస్తూ అమ్మవారికి అలంకరణలు చేసి,పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్న పురోహితులను ఆదుకోవడం ధర్మబద్ధమైన కార్యక్రమమని పేర్కొన్నారు. దైవ సేవలో నిమగ్నమై భక్తులకు ఆధ్యాత్మిక సేవలు అందిస్తున్న అర్చకులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఆలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సైతం నూతన దుస్తులను పంపిణీ చేసినట్లు తెలిపారు.ఆలయ అర్చకులు,సిబ్బంది అందిస్తున్న సేవలను గుర్తించి వారికి వస్త్రాలను అందజేయడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. పండుగలు,ఆధ్యాత్మిక కార్యక్రమాల సందర్భంగా ఆలయాల్లో సేవలందించే వారిని ప్రోత్సహించడం ద్వారా సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుకోవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గంధం నాగేశ్వరరావు చేతుల మీదుగా అర్చకులకు, ఆలయ సిబ్బందికి నూతన వస్త్రాలను అందజేశారు. ఆలయ పరిసరాల్లో భక్తిభావ వాతావరణం నెలకొనగా,ఈ సేవా కార్యక్రమం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## పలు అమ్మవారి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్



**బీరప్పగడ్డ,అక్టోబర్18(సూర్యరేఖ)** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని పలు అమ్మవారి మండపాలను జీహెచ్ఎంసీ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఉప్పల్ మహంకాళి ఆలయం, బ్యాంక్ కాలనీలోని దుర్గామాత ఆలయం,రాఘవేంద్ర నగర్ కాలనీలో ప్రవీణ్ ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం,బీరప్పగడ్డలో బాలు ముదిరాజ్ ఏర్పాటు చేసిన మండపం,ఇంద్రానగర్ కాలనీలో ముత్యం శ్రీనివాస్ యాదవ్ ఏర్పాటు చేసిన మండపం, అన్నపూర్ణ కాలనీలో అజయ్ గుప్తా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను ఆమె సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ...నవరాత్రి ఉత్సవాల్లో మండపాల నిర్వాహకులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.యువత సైతం ఆధ్యాత్మికత వైపు ఆకర్షితులవుతుండటం సంతోషకరమన్నారు.ఈ ఏడాది చిన్నారుల నుంచి పెద్దల వరకు అనేకమంది నవరాత్రి దీక్షలు చేపట్టి అమ్మవారి పట్ల తమ భక్తిని చాటుకుంటున్నారని పేర్కొన్నారు.అనంతరం పలు అమ్మవారి మండపాల వద్ద నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాల్లో ముఖ్యఅతిథులుగా పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొండల్ రెడ్డి,కొక్కొండ జగన్,ముద్దం శ్రీనివాస్ యాదవ్,బాలకృష్ణగౌడ్, శ్యామ్,బంటిగౌడ్,బాలు, ఆయా మండపాల నిర్వాహకులు,స్థానిక నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండగ సందర్బంగ నిరుపేద పిల్లలకు దుస్తుల పంపిణీ..

**శేరిలింగంపల్లి,అక్టోబర్18 (సూర్యరేఖ)** దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని రహమత్‌నగర్‌లోని బంగారు మైసమ్మ ఆలయం వద్ద దర్శచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద పిల్లలకు నూతన దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు శివమాలతీ భూపతి మాట్లాడుతూ... పండుగ వేళ పేద పిల్లల ముఖాల్లో ఆనందం చూడటమే తమ లక్ష్యమన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. దుస్తులు అందుకున్న పిల్లలు,వారి తల్లిదండ్రులు ట్రస్ట్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్టీలు శివ సాయి కుమార్ భూపతి,సాయికుమార్ గణేష్,కృష్ణ కుమార్ శర్మ,ఆకుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## కట్టమైసమ్మ ఆలయంలో అన్నప్రసాద పంపిణీ..



**సికింద్రాబాద్,అక్టోబర్18(సూర్యరేఖ)** సికింద్రాబాద్ చిలకలగూడలోని చారిత్రక కట్ట మైసమ్మ దేవాలయంలో ఆదివారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఐరోల్ల సాయిబాబా ఆధ్వర్యంలో అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావుగౌడ్ హాజరై అన్నప్రసాద పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,ఛైర్మన్ గుంటి కృష్ణ, కార్యనిర్వహణాధికారి మహేందర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు,అధికారులు పాల్గొన్నారు

## ఘనంగా బిచ్చు సంఘివీర్ జన్మదిన వేడుకలు..



**సికింద్రాబాద్,అక్టోబర్18(సూర్యరేఖ)** బిచ్చు సంఘివీర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు,ప్రముఖులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...బిచ్చు సంఘివీర్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.భగవంతుని ఆశీస్సులు ఆయనపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో పోకల నాగేందర్,మంద మురళి, సురేష్ రావు,లింగమయ్య యాదవ్,బాలకృష్ణగౌడ్, అంజయ్య,సుధాకర్ రావు,కాసుల సురేందర్ రావు, మడిపల్లి శంకర్,నరసింహగౌడ్,సత్యనారాయణ, వి.ఎస్. రాజు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి..

కట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న
రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,
యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

పురాతన రహదారి పునరుద్ధరణతో ఆలయ స్థలానికి ఇబ్బంది కలగకుండా చూడాలి:
కమిటీ సభ్యుల వినతి

ఎకరం భూమి కేటాయింపునకు కృషి చేస్తానని
కార్తీక్ రెడ్డి హామీ



**రాజేంద్రనగర్,అక్టోబర్18 (సూర్యరేఖ)** శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో సుభిక్షంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి,యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆకాంక్షించారు.బుద్వేల్ టీచర్స్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ ఆలయంలో ప్రధాన అర్చకులు తాళ్ళపాక సత్యనారాయణశర్మ ఆధ్వర్యంలో వైభవోపేతంగా జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.

**ఆలయ అభివృద్ధికి సహకరిస్తా..**

ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి,భవిష్యత్తులో భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై కార్తీక్ రెడ్డి చర్చించారు.ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఆలయాల అభివృద్ధికి మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

**పురాతన రహదారి పనులతో ఆలయ స్థలంపై ఆందోళన..**

బుద్వేల్ నుంచి రాజేంద్రనగర్ వరకు ఉన్న పురాతన రహదారి పునరుద్ధరణకు అధికారులు చర్యలు చేపడుతున్న నేపథ్యంలో ఆలయ స్థలం అంశం తెరపైకి వచ్చింది.రహదారి పనులు ఆలయ ప్రాంగణం మీదుగా జరిగితే దేవాలయానికి సంబంధించిన స్థలం కోల్పోవాల్సి వస్తుందని ఆలయ కమిటీ సభ్యులు కార్తీక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ఆలయానికి నష్టం కలగకుండా చూడటంతో పాటు,వర్సిటీ అధికారులతో మాట్లాడి దేవాలయానికి ఒక ఎకరం భూమి కేటాయించేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

**ఎకరం భూమి కేటాయింపునకు కృషి చేస్తా..**

కమిటీ సభ్యుల విజ్ఞప్తిపై స్పందించిన కార్తీక్ రెడ్డి. సంబంధిత వర్సిటీ అధికారులతో చర్చించి ఆలయానికి ఒక ఎకరం భూమి కేటాయించేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కేపీఎల్ సీజన్--3క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు..




**బెల్లంపల్లి,అక్టోబర్18(సూర్యరేఖ)** బెల్లంపల్లి మండలం భూదాఖుర్దు గ్రామపంచాయతీ పరిధిలోని కాశిరెడ్డిపల్లి గ్రౌండ్‌లో నిర్వహించిన కేపీఎల్ సీజన్--3క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.గ్రామ సర్పంచ్ ఎంబడి రాణి--సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాతరిస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ విజేత జట్టుకు రూ.15 వేల నగదు బహుమతిని,రన్నరప్‌గా నిలిచిన భూదాఖుర్దు క్రికెట్ ఫ్రెండ్స్ యూత్ టీమ్‌కు రూ.10 వేల నగదు బహుమతిని అందజేశారు.జటాయు కాస్మెటిక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన బండి లక్ష్మణ్ విజేత,రన్నరప్ జట్లకు బ్యూటీ కిట్స్ అందించి క్రీడాకారులను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా నాతరి స్వామి మాట్లాడుతూ...యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసం,ప్రశాంతతను అందిస్తాయని పేర్కొన్నారు.యువత మొబైల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించి క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి బత్తుల రవి,సీనియర్ నాయకులు ఎంబడి సురేష్,పురంశెట్టి రాజేశం,డోల్కాషీ సత్తయ్య, మరపక వంశీ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మందులగూడలో దుర్గాభవాని కమిటీ మండపంలో ఘనంగా దేవి నవరాత్రులు పూజలు



**నాంపల్లి ,హైద్రాబాద్, అక్టోబర్18 (సూర్యరేఖ)** దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని మందులగూడ ప్రాంతంలో దుర్గాభవాని కమిటీ ఏర్పాటు చేసిన మండపంలో కొలువైయున్న దుర్గాదేవికి విశేష పూజా కార్యక్రమాలను కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్,నేతలు అంబటి.శ్రీనివాస్,బస్తీ పెద్దలు సి.శ్రీరాములు ,హెచ్ఎం డబ్ల్యూఎస్ టెక్నికల్ అధికారి బి.నర్సింగ్ రావు,ఎం.మల్లేష్,ఎం. సునీల్,వీఎంఎస్ శ్రీనివాస్,టి. శ్రీనివాస్,కిరణ్,చంటిలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి,అన్నప్రసాద వితరణ గావించారు. నవరాత్రి ఉత్సవాలతో పరిసర ప్రాంతం ఆధ్యాత్మికతతో నెలకొంది .అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు కొనసాగాయి.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని,ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో దుర్గా భవాని కమిటీ సభ్యులు ఎం.శ్రీష,బి.సూర్తిక (మిల్కీ),ఎం.మనీష్, బి.శ్రీవర్ధన్ (పాండు), బి.శ్రీవాణీ,లు అమ్మవారి సేవా,అనాధానంలో పాల్గొన్నారు.

## భీమారంలో ఘనంగా బాల్క సుమన్ జన్మదిన వేడుకలు..



**చెన్నూర్,అక్టోబర్18(సూర్య రేఖ );** భీమారం మండల కేంద్రంలో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే,మాజీ ప్రభుత్వ విప్,మాజీ మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు డాక్టర్ బాల్క సుమన్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు కలగూర రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు,ప్రజాప్రతినిధులు, తెలంగాణ ఉద్యమకారులు,పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాల్కాసుమన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...బాల్కసుమన్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం,దీర్ఘాయుష్షు ప్రసాదించాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మారం గ్రామ సర్పంచ్ దాసరి మణిదీపక్,దాంపూర్ మాజీ సర్పంచ్ దాసరి మదనయ్య,తెలంగాణ ఉద్యమకారులు చింతం తిరుపతి, జలంపల్లి సమ్మయ్య,లాజర్, చంద్రమౌళి, నక్కమల్లేశ్,బబ్లూ,సతీష్,పవన్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ కుంట చెరువులోకి మురుగునీరు రాకుండా శాశ్వత చర్యలు..

## సాయిబాన్ పేట్ గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలు..





**అందోల్ ప్రతినిధి,అక్టోబర్19 (సూర్య రేఖ)** అందోల్ మండలం సాయిబాన్ పేట గ్రామంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు జరుగుతున్నాయి .రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో,కోలాటంతో డిజె సౌండ్,లతో ఆనందోత్సవాల మధ్య జరుపుకునే ఈ పండగ తెలంగాణ సంస్కృతి అని చెప్పవచ్చు.. బతుకమ్మను తెలంగాణ ఇంటి మహాలక్ష్మిగా భావిస్తారు.పండగ విశిష్టతను చాటి చెప్పేదాకారమైన వాతావరణంలో ఈ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## దానంపల్లిలో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు..



**అందోల్ ప్రతినిధి,అక్టోబర్19(సూర్యరేఖ)** ఆందోల్ మండల్ దానంపల్లిలో ఆదివారం బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి.గ్రామంలోని హనుమాన్ టెంపుల్ ముందు గ్రామ ఆడపడుచులు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి,ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఆటపాటలతో,కోలాటాలతో సందడి చేస్తూ బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు బి.పోచయ్య, పెంటయ్యతో పాటు గ్రామ పెద్దలు,గ్రామస్తులు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది.

## దొంతి గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..



**శివంపేట,అక్టోబర్18(సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండలంలోని ఎన్నో సంవత్సరాల నుండి దొంతి గ్రామంలో దొరవారి బతుకమ్మ సాంప్రదాయంగా ఎంతో ఘనంగా నిర్వహిస్తారు.ప్రత్యేకంగా భగవంతునితో సమానంగా బతుకమ్మ అమ్మవారిని కొలుస్తారు.కాబట్టి బతుకమ్మ అమ్మవారిని సేవలో బతుకమ్మను చెరువు వరకు తీసుకెళ్లి పార్వతీ పరమేశ్వరుల పూజలు అందుకొని నిమజ్జనా కార్యక్రం చేపడుతారు నిమజ్జన కార్యక్రమం చేపడతారు.తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా జరుపుకునే ఈ కార్యక్రమానికి గ్రామంలోని ఆడపడుచులు తీరొక్క పువ్వులను తీసుకొచ్చి అందంగా బతుకమ్మను పేర్చి పాట పాడాలతో బతుకమ్మ పండుగ జరుపుకుంటారు.

## అందోల్ గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

**బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన కొత్తగొల్ల మాధవి శ్రీనివాస్.**





**అందోల్ ప్రతినిధి,అక్టోబర్18 (సూర్యరేఖ)** అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి.రంగు రంగుల పూలతో పువ్వులతో బతుకమ్మలను పేర్చి,ఆటపాటతో ఆనందోత్సవాల మధ్య జరుకునే పండగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు పత్రికగా నిలుస్తుందని 5వ కౌన్సిలర్ కొత్తగొల్ల మాధవి శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో వార్డ్ ప్రజలు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

**నిలిచిపోయిన సివరేజ్ డైవర్షన్ పనులను వెంటనే పూర్తి చేయాలి: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**నాచారం,అక్టోబర్18(సూర్యరేఖ)** నాచారం డివిజన్ పరిధిలోని పటేల్ కుంట చెరువులోకి మురుగునీరు ప్రవేశించకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువులోకి మురుగునీరు,వ్యర్థ రసాయనాలతో కూడిన జలాలు చేరకుండా పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు.సుమారు నాలుగు సంవత్సరాల క్రితం అప్పటి నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ప్రత్యేక చొరవతో రూ.1.80 కోట్ల వ్యయంతో చెరువులోకి చేరుతున్న మురుగునీటిని మళ్లించేందుకు సివరేజ్ డైవర్షన్ లైన్ నిర్మాణ పనులు ప్రారంభించారు.అయితే సుమారు 95శాతం పనులు పూర్తయినప్పటికీ, చెరువులోకి వచ్చే మురుగునీటిని డైవర్షన్ లైన్‌లోకి మళ్లించే కీలకమైన పనులు పూర్తికాకపోవడంతో ప్రాజెక్టు అసంపూర్తిగా నిలిచిపోయింది.ఈ సమస్య పరిష్కారం కోసం అప్పటి కార్పొరేటర్ పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది.ఈ నేపథ్యంలో సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అప్పటి జీహెచ్ఎంసీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.పనుల్లో జరిగిన జాప్యం,ప్రజాధనం దుర్వినియోగంపై విచారణ జరిపించాలని జీహెచ్ఎంసీ విజిలెన్స్ అధికారి నర్సింహారెడ్డికి ఫిర్యాదు చేశారు.దీంతో స్పందించిన అధికారులు నిలిచిపోయిన పనులను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు.ఇందులో భాగంగా వారం రోజుల క్రితం చెరువులోకి ప్రవేశిస్తున్న మురుగునీటిని తాత్కాలికంగా కొత్తగా నిర్మించిన సివరేజ్ డైవర్షన్ లైన్‌లోకి మళ్లించారు.ఈ క్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పటేల్ కుంట చెరువును సందర్శించి,డైవర్షన్ పనుల పురోగతిని పరిశీలించారు.మురుగునీటి మళ్లింపు వ్యవస్థ పూర్తిస్థాయిలో పనిచేసేలా మిగిలిన నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పటేల్ కుంట చెరువులోకి మురుగునీరు,వ్యర్థ రసాయనాలతో కూడిన జలాలు చేరకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.చెరువు సమీపంలో నిర్మించిన రోజుకు 2.5మిలియన్ లీటర్ల (2.5 ఎంఎల్‌డీ)సామర్థ్యం కలిగిన మురుగునీటి శుద్ధి కేంద్రం ద్వారా శుద్ధి చేసిన నీటిని మాత్రమే చెరువులోకి పంపించేలా చర్యలు చేపడుతున్నామని వివరించారు.హెచ్ఎంటీ నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులు పూర్తయిన వెంటనే పటేల్ కుంట చెరువును కూడా సుందరీకరించి,ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్,మేడల మల్లికార్జున్ గౌడ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండేళ్లుగా పెండింగ్‌లో కాంట్రాక్టర్ల ప్రాఫిట్..

**పన్నులు,నిర్వహణ ఖర్చులతో ఆర్థిక ఇబ్బందులు**

**బకాయిల విడుదలకు జీఎంకు సివిల్ కాంట్రాక్టర్ల వినతి..**



**మందమర్రి,అక్టోబర్18(సూర్యరేఖ)** సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల లాభాల వాటాకు సంబంధించి కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన 10శాతం మార్జిన్ బకాయిలు రెండేళ్లుగా పెండింగ్‌లో ఉండటంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బర్ల నాగమల్లేష్ తెలిపారు.పెండింగ్ చెల్లింపులను తక్షణమే విడుదల చేసి కాంట్రాక్టర్లపై ఆర్థిక భారాన్ని తగ్గించాలని కోరారు.ఈ మేరకు ఆదివారం మందమర్రి ఏరియా జీఎం ఎన్.రాధాకృష్ణ,డీవైజీఎం (సివిల్)షేక్ మదీనా భాషకు అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాగమల్లేష్ మాట్లాడుతూ..2025--26ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటాగా రూ.5,500 చెల్లించాలని సింగరేణి నిర్ణయించిందని పేర్కొన్నారు.అయితే,గత రెండేళ్లుగా కార్మికులకు చెల్లించిన లాభాల వాటాకు సంబంధించి కాంట్రాక్టర్లకు అందాల్సిన 10శాతం మార్జిన్ చెల్లింపులు నిలిచిపోయాయని తెలిపారు. కాంట్రాక్టులు నిర్వహించే క్రమంలో జీఎస్టీ, ఆదాయపు పన్నుతో పాటు ఇతర ఖర్చులను భరించాల్సి వస్తోందని,బకాయిలు విడుదల కాకపోవడంతో ఆర్థిక ఒత్తిడి పెరుగుతోందని వివరించారు.కార్మికులకు లాభాల వాటా చెల్లింపుల విషయంలో కాంట్రాక్టర్లకు రావాల్సిన మార్జిన్‌ను కూడా పరిగణనలోకి తీసుకుని,బకాయిలను వెంటనే విడుదల చేయాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ సమస్య పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న

**యలమంచి ఉదయ్ కిరణ్**




**శేరిలింగంపల్లి,అక్టోబర్18 (సూర్యరేఖ)** మియాపూర్ ప్రజయ్ షెల్టర్స్ ప్రెసిడెంట్ శంకర్- హేమ శంకర్ మరియు వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు,యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మరియు చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ ఆదివారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈపవిత్ర సందర్భంగా పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు,శాంతి,సౌభాగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో వంశీ,ప్రవీణ్,సతీష్,విష్ణు,రాకేష్ తదితరులు ,శ్రేయోభిలాషులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బాల్కసుమన్ జన్మదిన వేడుకలు..

**రోగులకు పండ్ల పంపిణీ..కేక్ కట్ చేసి శుభాకాంక్షలు**



**రామకృష్ణాపూర్,అక్టోబర్18 (సూర్యరేఖ)** మాజీ పెద్దపల్లి ఎంపీ,చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్43వ జన్మదిన వేడుకలను ఆదివారం రామకృష్ణాపూర్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు క్యాతన్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ గొడిసెల సంధ్యారాణి, డాక్టర్ రాజారమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచుకున్నారు.అనంతరం స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజారమేష్ మాట్లాడుతూ...విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగిన బాల్క సుమన్ పెద్దపల్లి ఎంపీగా,చెన్నూరు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించారని కొనియాడారు. చెన్నూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉందన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త గులాబీ సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. బాల్కసుమన్‌కు భవిష్యత్తులో మంత్రి పదవి దక్కేలా ఆయన నాయకత్వంలో ఐక్యంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు కంబగోని సుదర్శన్ గౌడ్,సీనియర్ నాయకులు రామిడి కుమార్,జక్కబోయిన కుమార్, రంగరాజు,అలుగుల సత్తయ్య,ఆర్నె సతీష్,కొమ్ము వెంకటేశం,చంద్రమౌళి,పిల్లి సతీష్,మూర్తి,కొండ కుమార్,కౌన్సిలర్లు జంజుంపల్లి శశికుమార్,వెనంక శ్రీనివాస్,బొమ్మ భూమయ్యగౌడ్,కొప్పి రాజశేఖర్, గండమాల కృపానందం,మాజీ కౌన్సిలర్లు అనిల్‌రావు,రెవెల్లి ఓదెలు,జిలకర మహేష్, యువజన నాయకులు రమేష్‌రెడ్డి,బండారి రవీందర్, దేవిసాయికృష్ణ, ఖలీమ్,లక్ష్మీకాంత్,నస్పురి శివ తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ యూనియన్ ఆధ్వర్యంలో ఆయుధపూజ..

**పూజా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.**



**రాజేంద్రనగర్,అక్టోబర్18(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ లోని పిజెటీఏయూ సెక్యూరిటీ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆయుధ పూజాను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై దుర్గామాతకు పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సెక్యూరిటీ సిబ్బంది ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.ఈ కార్యక్రమం నాన్ టీచింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్,నజీర్,సెక్యూరిటీ ఆఫీసర్ సూర్యనారాయణ,సెక్యూరిటీ సంఘం ప్రెసిడెంట్ దుబ్బసన్నీ,రామచందర్, వై.నరసింహ, ఎం.బాలయ్య,ఎం.హరికృష్ణ,ఏ.దశరథ్,డి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బికెగూడలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..



**అమీర్ పేట,అక్టోబర్18(సూర్యరేఖ)** బికెగూడలోని 60ఫీట్ల రోడ్డులో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి.ఉత్సవ కమిటీ నిర్వాహకులు లింగంపల్లి నర్సింగరావు,ఆకుల మహేష్,బాల నరసింహ,విష్ణుకుమార్ ఆధ్వర్యంలో జరిగిన సంబరాలకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ ఆడి పాడారు.

## కుటుంబ సమేతంగా అందోల్ గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలు..





**అందోల్ ప్రతినిధి,అక్టోబర్18 (సూర్యరేఖ)** ప్రపంచంలో పూలతో జరుపుకునే అరుదైన పండుగ బతుకమ్మ అని,తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు,సాంస్కృతిక వైభవానికి ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.అందోల్ జోగిపేట మున్సిపల్ ఆధ్వర్యంలో అందోల్ గ్రామంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో 6వ వార్డు కౌన్సిలర్ రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్,మాజీ కౌన్సిలర్ రాచకొండ భవాని నాగరత్నంగౌడ్,బతుకమ్మ ఆట ,పాటలు ఆడి సంబరాలు చేశారు ఈ సందర్భంగా 6వ వార్డు కౌన్సిలర్ రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్,మాజీ కౌన్సిలర్ రాచకొండ భవాని నాగరత్నం గౌడ్,లు మాట్లాడుతూ.. .రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి,ఆటపాటలతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.బతుకమ్మను తెలంగాణ ఇంటి మహాలక్ష్మిగా భావిస్తారని పేర్కొన్నారు.పండుగ విశిష్టతను చాటిచెప్పేలా ఆహ్లాదకరమైన వాతావరణంలో వేడుకలు నిర్వహించారు. బతుకమ్మ సంబురాలు అందోల్ పెద్ద చెరువు ప్రాంగణంలో పెద్దఎత్తున బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

## మాత చోకి కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యదర్శులు బద్దం మహిపాల్రెడ్డి ప్రత్యేక పూజలు..



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్18(సూర్యరేఖ)** లంగర్ హౌస్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ లో జై మతాధి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఈ సందర్భంగా కార్యక్రమ ప్రముఖ్ కాంతా సందీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో ప్రాంగణంలో భక్తి శ్రద్ధలతో మాతా వైష్ణవి దేవి పూజా,మాత చౌకి కార్యక్రమాలు దేదీప్యమానంగా నిర్వహించి,అన్నప్రసాద వితరణ గావించారు.ఈ మాత చౌకి కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శులు బద్దం మహిపాల్రెడ్డి,అతిధులుగా భారతీయ జనతా పార్టీ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వశీ,ప్రత్యేక ఆహ్వానీతులుగా సీనియర్ నాయకులై నాయకులు అర్పన్ కాంత్,శ్రవణ్,ఇంద్రసేన రెడ్డి లు పాల్గొన్నారు.నిర్వాహకులు మర్యాదపూర్వకంగా అతిధులను సాదరంగా ఆహ్వానించి శాలువాలు కప్పి సన్మానించి,తీర్థ ప్రసాదాలను అందజేశారు.మాత చౌకి భజన కార్యక్రమంలో దాండియా,బతుకమ్మ పాటల పై మహిళల నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా తగు ఏర్పాట్లు చేసి,కార్యక్రమం విజయవంతం చేయడంలో కృషి చేసి,జయప్రదం కావడంలో తోడ్పాటు అందించిన వారికీ ధన్యవాదాలు తెలిపారు.

## రామలీల కార్యక్రమానికి మంత్రి వివేక్‌కు ఆహ్వానం..

### మందమర్రి సింగరేణి పాఠశాలలో వేడుకలకు హాజరుకావాలని వినతి..



**మందమర్రి,అక్టోబర్28(సూర్యరేఖ)** మందమర్రి సింగరేణి పాఠశాలలో నిర్వహించనున్న రామలీల కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ గుర్తింపు సంఘం నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర కార్మిక,ఉపాధి,గనులశాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిని ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కార్యక్రమ వివరాలను మంత్రికి తెలియజేసి, వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ యూనియన్ నాయకులు సలేంద్ర సత్యనారాయణ,భీమనాధుని సుదర్శన్,సీవీ రమణ,ఎగ్గేటి రాజేశ్వర్ రావు,ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మంద తిరుమల్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పుల్లూరి లక్ష్మణ్,ఏడుకొల్ల పవన్ కుమార్,యువ నాయకుడు మహంత్ అర్జున్,తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడ రెడ్డి సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..



**హబ్సిగూడ,అక్టోబర్18 (సూర్యరేఖ)** హబ్సిగూడ రెడ్డి సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో రోడ్ నంబర్4లోని ప్రభుత్వ హోమియో వైద్యశాల ఎదురుగా సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు .తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పూల పండుగ బతుకమ్మ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ,ఉత్సాహభరిత వాతావరణంలో సంబరాలు జరుపుకున్నారు.వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఏర్పాటు చేసి,సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు.మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ,ఆటపాటలతో వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.చిన్నారుల నుంచి పెద్దల వరకు వయోభేదం లేకుండా అందరూ కలిసిమెలిసి పాల్గొని పండుగకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు.ఈ వేడుకల ద్వారా మహిళల్లో ఐకమత్యం,సోదరభావం మరింత బలపడటంతో పాటు తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల పట్ల యువతరానికి అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు.సద్దుల బతుకమ్మ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ రెడ్డి సంఘం మహిళా విభాగం నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బాల్క సుమన్ జన్మదినం సందర్భంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు..



**మందమర్రి,అక్టోబర్18(సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, పెద్దపల్లి మాజీ ఎంపీ,చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ బాల్కసుమన్ జన్మదినాన్ని పురస్కరించుకొని మందమర్రి పట్టణంలో పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న దుర్గామాత ఆలయంలో బీఆర్ఎస్ పార్టీ,టిబిజికేఎస్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం అమ్మవారికి పూజలు నిర్వహించి,బాల్కసుమన్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జగజ్జనని శ్రీదుర్గాదేవి సన్నిధిలో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు అనంతచారి ప్రత్యేక పూజలు నిర్వహించారు.బాల్కసుమన్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని,అష్టైశ్వర్యాలతో తులతూగాలని,ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అమ్మవారిని ప్రార్థించారు.ప్రజల మన్ననలు పొందుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.పూజల అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.అనంతరం టపాకాయలు పేల్చి,కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ,టిబిజికేఎస్ యూనియన్ నాయకులు,యువజన,విద్యార్థి నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు,మహిళా నాయకురాళ్లు,పార్టీ కార్యకర్తలు బాల్కసుమన్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో ఆయన ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## కుటుంబ సభ్యులతో సద్దుల బతుకమ్మను అలంకరించిన ఎమ్మెల్యే...



**శివంపేట,అక్టోబర్18(సూర్యరేఖ)** తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మాజీ మంత్రి, నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు.ఆదివారం శివంపేట మండలంలోని తన స్వగ్రామమైన గోమారంలో సద్దుల బతుకమ్మ సందర్భంగా ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మను అందంగా అలంకరించారు. తీరొక్కపూలతో పేర్చిన బతుకమ్మ పండుగ శోభను చాటగా, కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయబద్ధంగా వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి,సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రకృతిని ఆరాధిస్తూ వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి జరుపుకునే ఈ పండుగ తెలంగాణకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందని తెలిపారు.తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను కాపాడుకుంటూ బతుకమ్మ వేడుకలను భక్తిశ్రద్ధలతో,ఐకమత్యంతో జరుపుకోవాలని సూచించారు.బతుకమ్మ పండుగ మహిళల మధ్య ఆత్మీయతను పెంపొందించడంతో పాటు కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు కలిసి ఆనందాన్ని పంచుకునే గొప్ప సందర్భమని పేర్కొన్నారు.తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే ఇలాంటి పండుగలను భావితరాలకు పరిచయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రకృతిలో లభించే పూలతో బతుకమ్మను అలంకరించి పూజించడం మన సంప్రదాయాల్లోని ప్రత్యేకతను తెలియజేస్తుందని అన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్,బీఆర్ఎస్ నాయకులు హనుమంత్ రెడ్డి,భిక్షపతి రెడ్డి,కుంట లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## పోతిరెడ్డిపల్లిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

### గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి





**అందోల్ ప్రతినిధి, అక్టోబర్18 (సూర్యరేఖ)** అందోల్ మండల్ పోతిరెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు,ఐక్యతకు,ప్రకృతి ఆరాధనకు.ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామ మహిళలు,యువతులు రంగురంగుల తంగేడు, గునుగు,బంతి,చామంతి తదితర పూలతో బతుకమ్మలను అందంగా పేర్చిగౌరమ్మను భక్తిశ్రద్ధలతో పూజించారు.అనంతరం బతుకమ్మల చుట్టూ వలయాకారంలో చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ,చప్పట్లు కొడుతూ ఆటపాటలతో సందడి చేశారు.గ్రామ సర్పంచ్ గొల్ల నాగొల్ల విజయలక్ష్మిఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు,యువకులు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల జీవన విధానాన్ని,ప్రకృతితో ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబిస్తుందని,తరతరాలుగా వస్తున్న సంస్కృతి,సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని గ్రామస్తులు పేర్కొన్నారు.మహిళలు, యువతుల ఆటపాటలతో పోతిరెడ్డిపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని పల్లెవీధులు బతుకమ్మ పాటలతో మార్మోగాయి.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

# ఓటరు నమోదులో కాంగ్రెస్ శ్రేణులు కీలక పాత్ర పోషించాలి..





**వంద శాతం నమోదు చేస్తే రాహుల్ గాంధీతో భేటీకి అవకాశం..**

**బీఎల్ఏలకు మంత్రి వివేక్ దిశానిర్దేశం..**

**మందమర్రి,అక్టోబర్18(సూర్యరేఖ)** అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు(బీఎల్ఏలు) క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాలని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో కొత్త ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని,మరో వారం రోజుల గడువు మాత్రమే ఉన్నందున సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వంద శాతం ఓటరు నమోదుకు కృషి చేసిన బీఎల్ఏలను ఢిల్లీకి తీసుకెళ్లి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఆదివారం తన నివాసంలో మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలతో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ...ఓటరు నమోదు బాధ్యత కేవలం బీఎల్ఏలకే పరిమితం కాకుండా కాంగ్రెస్ కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు కూడా సమన్వయంతో పనిచేయాలని అన్నారు. పార్టీని బలోపేతం చేయాలంటే నాయకులు, కార్యకర్తల మధ్య ఐక్యత అవసరమని స్పష్టం చేశారు.ఫ్లెక్సీల ఏర్పాటు విషయంలో అనవసర విభేదాలకు తావివ్వకుండా పార్టీ ప్రోటోకాల్‌ను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

**సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా లేవని మంత్రి పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించడంతోపాటు అర్హులైన వారందరికీ వాటి ఫలాలు అందేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు.

**నీరు,విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పించాలి..**

ఎల్‌నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ప్రతికూల పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలున్నాయని వివేక్ వెంకటస్వామి అన్నారు.తాగునీరు,సాగునీరు, విద్యుత్ వినియోగంలో ప్రతి ఒక్కరూ పొదుపు పాటించాలని కోరారు.తాను కూడా నీటిని పొదుపుగా వినియోగిస్తూ విద్యుత్ ఆదా చేస్తున్నానని తెలిపారు.ప్రకృతి వైపరీత్యాలపైనా ప్రతిపక్షాలు రాజకీయాలు చేయడం సరికాదని విమర్శించారు.

**మేడిగడ్డ నిర్మాణంపై బీఆర్ఎస్‌ను నిలదీసిన మంత్రి**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడంపై మంత్రి విమర్శలు చేశారు.నాణ్యతా లోపాలు,అవకతవకలే ఈ పరిస్థితికి కారణమని ఆరోపించారు.మేడిగడ్డ పంపులను ఆన్ చేయాలని కోరుతున్న కేటీఆర్..బ్యారేజీ నిర్మాణం వెనుక ఉన్న ఉద్దేశాన్ని, ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిని ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టును నిర్మించి ఉంటే తాగు,సాగునీటి సమస్యలు తగ్గేవని అభిప్రాయపడ్డారు.

**గత పాలనలో ఆస్తుల పెరుగుదలపై ప్రశ్నలు..**

కేసీఆర్ కుటుంబ ఆస్తుల పెరుగుదల,కొండపోచమ్మ సాగర్ నుంచి ఫామ్‌హౌస్‌కు నీటి తరలింపు అంశాలపై మంత్రి పలు ఆరోపణలు చేశారు. ప్రజాధనం వినియోగంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ ఆస్తులపైనా ప్రశ్నలు లేవనెత్తుతూ,గత అసెంబ్లీ ఎన్నికల్లో భారీగా ఖర్చు చేశారన్న ఆరోపణల నేపథ్యంలో ఆయన ఎన్నికల అఫిడవిట్‌ను ప్రజలు పరిశీలించాలని సూచించారు.ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేయడంతోపాటు పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం పెంపొందించి,కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# శివంపేటలో వైభవంగా శ్రీబగలాముఖి అమ్మవారి పల్లకి సేవ..

**మంగళహారతులతో స్వాగతం పలికిన మహిళలు**



**శివంపేట,అక్టోబర్18(సూర్యరేఖ)** శివంపేట మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీబగలాముఖి అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.ఈ ఉత్సవాల్లో భాగంగా శివంపేట గ్రామంలో శ్రీబగలాముఖి అమ్మవారి పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు.బగలాముఖి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం అమ్మవారి పల్లకిని గ్రామంలో ఊరేగించారు.పల్లకి సేవ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొనగా,భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.గ్రామ వీధుల్లో అమ్మవారి పల్లకి ఊరేగింపు సాగుతుండగా మహిళలు భక్తిశ్రద్ధలతో మంగళహారతులు సమర్పించి అమ్మవారికి ఘనంగా స్వాగతం పలికారు.అమ్మవారి పల్లకిని దర్శించుకునేందుకు గ్రామ ప్రజలు ఆసక్తిగా పాల్గొనడంతో పల్లకి సేవ భక్తిమయ వాతావరణంలో కొనసాగింది.దేవీ నవరాత్రి ఉత్సవాలు హిందూ సంప్రదాయంలో విశేష ప్రాధాన్యత కలిగినవని,ఈ పవిత్ర రోజుల్లో అమ్మవారిని వివిధ రూపాల్లో ఆరాధిస్తూ భక్తులు తమ భక్తిని చాటుకుంటారని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు పేర్కొన్నారు. శ్రీబగలాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో పల్లకి సేవ చేపట్టడం ద్వారా భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించడంతో పాటు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంపొందించారు.పల్లకి సేవలో మహిళలు మంగళహారతులతో పాల్గొనడం,భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రార్థనలు చేయడం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజలు,గ్రామంలో జరిగే ఊరేగింపులు భక్తుల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు తరతరాలుగా కొనసాగుతున్న ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడేందుకు దోహదపడుతున్నాయి.ఈ కార్యక్రమంలో బగలాముఖి ట్రస్ట్ సభ్యులు,ప్రముఖ సంఘసేవకులు పబ్బా మహేష్ గుప్తా,పత్రాల శ్రీనివాస్ గౌడ్,శివంపేట గ్రామసర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్,ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేశం, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు,పబ్బా మహేష్ గుప్తా యువసేన సభ్యులు,శ్రీబగలాముఖి అమ్మవారి భక్తులు,మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడిలోకి సద్దుల బతుకమ్మ నిమర్జనం..



**అందోల్ ప్రతినిధి,అక్టోబర్18(సూర్యరేఖ)** అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఐదు వార్డులకు సంబంధించిన ప్రజలు బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.ఈ సందర్భంగా అందోల్ గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మహిళలు బతుకమ్మ సంబరాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.మండల వ్యాప్తంగా పలు గ్రామాల మహిళలు మాట్లాడుతూ...ప్రపంచంలోనే పూలను దేవతగా కొలిచే పండగ బతుకమ్మ పండుగ అని అన్నారు.తీరుక్క పూలను తీసుకువచ్చి రంగురంగుల బతుకమ్మలను పేర్చి బతుకమ్మలలో పసుపుతో గౌరమ్మలను తయారుచేసి బతుకమ్మలో ఉంచి గ్రామాలలోని ప్రధాన ఆలయాలతో పాటు, మండలంలోని ఆయా గ్రామాలలో ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను బతుకమ్మ పాటలు పాడుతూ సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించామని తెలిపారు తెలంగాణ సంస్కృతిలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక స్థానం కలిగి ఉందన్నారు.మహిళల్లో ఐక్యతను, పరస్పర స్నేహ భావాన్ని పెంపొందించడంతోపాటు, బతుకమ్మ పండగను భావితరాలకు అందించేందుకు బతుకమ్మ వేడుకలు దోహదపడతాయని సందర్భంగా మహిళలు తెలిపారు.బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బతుకమ్మలను గ్రామంలోని ప్రధాన కోడళ్ళతో పాటు, చెరువులలో బతుకమ్మలను నిమజ్జనం చేసే ప్రాంతాల వరకు ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.డీజే బాక్స్ లను ఏర్పాటు చేసి బతుకమ్మ పాటలను పెడుతూ గ్రామాలలోని ప్రధాన దేవాలయాలు,వీధులలో బతుకమ్మలను ఉంచి బతుకమ్మ పాటలకు అనుగుణంగా లయబద్ధంగా బతుకమ్మ ఆడుతూ ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు.గత తొమ్మిది రోజుల నుండి జరిగిన బతుకమ్మ వేడుకలు ఆదివారం జరిగిన సద్దుల బతుకమ్మలను గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేయడంతో బతుకమ్మ సంబరాలు ముగిసాయి.

## ముందస్తుగా దసరా పండుగకు ఏర్పాట్లు..

**పోతారం గ్రామ సర్పంచ్ పుట్ట వినోద-మహేందర్**





**మనోహరాబాద్,అక్టోబర్18 (సూర్యరేఖ)** మనోహరబాద్ మండలంలోని పోతారం గ్రామంలో ఎల్లమ్మగుడి నుండి చెరువుకట్ట పోయే దారి వరకు గ్రామ సర్పంచ్ పుట్ట వినోద-మహేందర్ వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగింది.గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన ఈమార్గంలో గ్రామ సర్పంచ్ తన సొంత నిధులతో వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగింది. అధికారంలోకి వచ్చి పది నెలలు కాకముందే ఉచిత మినరల్ వాటర్ పంపిణీ,జంగాల కాలనీలో సిసి రోడ్డు,పోతారం నుండి శివారు వరకు వీధి దీపాల ఏర్పాటు మరియు హనుమాన్ దేవాలయంలో శాశ్వత షెడ్డు నిర్మాణం వంటి పనులు చేపట్టడం వంటి కార్యక్రమాలను ఎన్నో చేయడం జరిగిందని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు.అదేవిధంగా పరిశుభ్రత పైన ప్రత్యేక శ్రద్ధ ఉంచి గ్రామంలో పరిశుభ్రత వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు తెలియజేయడం జరిగింది.ఇలాంటి కార్యక్రమాలకు ప్రజలు సహకరించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## ఈ దేశ ఆరోగ్యానికి వెన్నుముక ఎన్.హెచ్.ఎం ఉద్యోగులు..

**టాస్క్ జిల్లా కన్వీనర్,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యులు డాక్టర్ బాలు**



**కామారెడ్డి అక్టోబర్ 18 (సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక దీక్షకు సంఘీభావాన్ని టాస్క్ జిల్లా కన్వీనర్,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యులు డాక్టర్ బాలు తెలిపారు. న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో డాక్టర్ బాలు మాట్లాడుతూ.. ఈ దేశ ఆరోగ్యానికి వెన్నుముక ఎన్.హెచ్.ఎం ఉద్యోగులు అని,వారికి శాశ్వత ఉద్యోగులతో సమానంగా అన్ని సదుపాయాలను కల్పించాల్సిన అవసరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని అన్నారు.పేదలకు అన్నివేళలా అండగా ఉంటూ ప్రభుత్వ వైద్యశాలల పట్ల నమ్మకం ప్రజల్లో కలిగే విధంగా నిర్విరామంగా కృషి చేస్తున్న వీరి సేవలకు తగిన వేతనాలను సదుపాయాలను కల్పించాలని కోరారు.

## ఇంద్రనగర్ కాలనీలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..

**ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు, చిన్నారులు**



**మేడ్చల్,అక్టోబర్18(సూర్యరేఖ)** మేడ్చల్ సర్కిల్ పరిధిలోని పూడూర్--కిష్టాపూర్ డివిజన్ ఇంద్రనగర్ కాలనీలో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కాలనీలో మహిళలు,చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి,సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ కోలాటాలు ఆడారు.చిన్నారులు సైతం ఉత్సాహంగా పాల్గొని పండుగ సందడిని మరింత పెంచారు. కాలనీలో పండుగ వాతావరణం నెలకొనగా,మహిళల ఆటపాటలతో పరిసరాలు సందడిగా మారాయి.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు,ఐకమత్యానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందని కాలనీ వాసులు పేర్కొన్నారు.ఇలాంటి సంప్రదాయ వేడుకల ద్వారా భావితరాలకు తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేయవచ్చని అన్నారు.కాలనీలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరగడంతో మహిళలు,చిన్నారులు ఆనందం వ్యక్తం చేశారు.

## గిరిపురంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు..

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబంగా వేడుకలు..

పాల్గొన్న సర్పంచ్ బాదావత్ నీలా సైదులు




**మరిపెడ,అక్టోబర్18(సూర్యరేఖ)** తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు అద్దం పట్టే సద్దుల బతుకమ్మ వేడుకలు మరిపెడ మండలం గిరిపురం గ్రామంలో ఆదివారం కన్నుల పండువగా జరిగాయి.గ్రామంలోని మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి,సంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించారు.అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ,ఆటలాడుతూ పండుగ సంబరాలను జరుపుకున్నారు.ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ బాదావత్ నీలా సైదులు పాల్గొని మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఐక్యతకు,ఆత్మీయతకు ప్రతీక అని,మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాలని సూచించారు .గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా మహిళలు ,గ్రామస్తులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆటల్లో తన్వి సందడి..

దాండియా నృత్యాలతో చిన్నారి ఆనందోత్సాహం..




**రాజేంద్రనగర్,అక్టోబర్18(సూర్యరేఖ)**దసరా పండుగ వచ్చిందంటే పూల బతుకమ్మలు,ఆటపాటలు,ఆనందోత్సాహాలు గుర్తుకొస్తాయి.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళలు,యువతులు,చిన్నారులకు ఎంతో ప్రత్యేకం.బతుకమ్మ అంటే బతుకును ప్రసాదించే అమ్మ అని అర్థం.ప్రకృతిలో లభించే రంగురంగుల పూలను సేకరించి అందంగా బతుకమ్మలను పేర్చడం,వాటి చుట్టూ చేరి ఆడిపాడటం ఈ పండుగలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయం తెలంగాణ ఆడపడుచుల జీవితాల్లో ఆనందాన్ని నింపుతోంది.ఈ నేపథ్యంలో దిలీప్,తేజస్వి దంపతుల గారాలపట్టి తన్వి బతుకమ్మను అందంగా పేర్చి పండుగ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొంది.బతుకమ్మ ఆటలతో పాటు దాండియా నృత్యాలు చేస్తూ తనదైన శైలిలో సందడి చేసింది.చిన్నారి తన్వి ఆటపాటలు కుటుంబ సభ్యుల్లో ఆనందాన్ని నింపాయి.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలను చిన్నతనం నుంచే అలవర్చుకుంటూ బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొనడం విశేషంగా నిలిచింది..

## సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన తోకల శ్రీనివాస్ రెడ్డి

అమ్మవారి ప్రత్యేక పూజలు,అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న బీజేపీ నేత



**రాజేంద్రనగర్,అక్టోబర్18(సూర్యరేఖ)** దేవీ నవరాత్రి ఉత్సవాలు,సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బృందావన్ కాలనీ,కాటేదాన్ టీఎన్జీఓఎస్ ఆర్‌జీకే ప్రాంతంతో పాటు పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు,రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన తోకల శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయా మండపాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారికి మొక్కులు సమర్పించారు.
అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.అమ్మవారి చల్లని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.సద్దుల బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటూ నియోజకవర్గ ప్రజలందరికీ మరోసారి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్,మాజీ డివిజన్ అధ్యక్షుడు అడికె జనార్ధన్,రావుల భాస్కర్,శ్రీకాంత్ రెడ్డి,నర్సిరెడ్డి రమేష్ రెడ్డి,శంకర్ రెడ్డి,అడికె శివ,అంజమ్మ,రాజేష్, రవి,నిఖిల్,కార్తీక్‌తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం..




బృందావన్ కాలనీలో పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన..

రూ.23.20లక్షలతో 450ఎంఎం వ్యాసం కలిగిన పైప్‌లైన్ నిర్మాణం..

**రాజేంద్రనగర్,అక్టోబర్18(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బృందావన్ కాలనీలో రూ.23.20లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పైప్‌లైన్ నిర్మాణ పనులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు.అత్తాపూర్ సర్కిల్ పరిధిలో వాటర్ బోర్డు ఆధ్వర్యంలో450 ఎంఎం వ్యాసం కలిగిన నూతన పైప్‌లైన్ నిర్మాణ పనులను చేపట్టనున్నారు.ఈ పనుల ద్వారా స్థానికంగా తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి అవసరమైన అభివృద్ధి చర్యలు చేపట్టనున్నారు.కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఈ పనులను చేపడుతున్నట్లు తెలిపారు.భవిష్యత్తులో తాగునీటి సమస్య రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై ఇంజినీర్లతో చర్చించి నూతన నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తామని,ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా..**

రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అదర్శవంతంగా తీర్చిదిద్దడం కోసం కృషిచేయడం జరుగుతుందని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా కాలనీలు,బస్తీల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వాటర్ బోర్డు అధికారులు,కాలనీవాసులు పాల్గొన్నారు.

# కాటేదాన్,మైలార్‌దేవ్‌పల్లిలో వైభవంగా దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు..





వివిధ మండపాల్లో ప్రత్యేక పూజలు,కుంకుమార్చనలో పాల్గొన్న పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**రాజేంద్రనగర్,అక్టోబర్18(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్లలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి శనివారం రాత్రి వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన శ్రీదుర్గామాత పూజా మండపాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ బొడ్రాయి వద్ద శ్రీనవదుర్గ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని సందర్శించారు.అక్కడ లక్ష్మిప్రసన్న ఎస్ఎల్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.అనంతరం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు గుమ్మడి కుమార్ ఆధ్వర్యంలో అమ్మవారి మండపాల వద్ద నిర్వహించిన జాగారం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ... రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని దుర్గామాతను ప్రార్థించినట్లు తెలిపారు.ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని తమ డివిజన్‌కు ఆహ్వానించి అమ్మవారి పూజా కార్యక్రమాల్లో భాగస్వామిని చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.పార్టీ శ్రేణులు,డివిజన్ ప్రజలు కలిసికట్టుగా ఉత్సవాలను విజయవంతం చేస్తున్నారని కొనియాడారు.వివిధ మండపాల వద్దకు చేరుకున్న కార్తీక్ రెడ్డికి దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు,నిర్వాహకులు శాలువాలతో ఘనంగా స్వాగతం పలికి అమ్మవారి శేషవస్త్రాలు,ప్రసాదాలను అందజేశారు. అనంతరం నియోజకవర్గ ప్రజల క్షేమం,ఆయురారోగ్యాలు,సుఖసంతోషాల కోసం ఆయన అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి,డి.రమేష్ ముదిరాజ్, నోముల రాముయాదవ్,మైసీ రెడ్డి,రాఘవేందర్ యాదవ్,రాజేష్ యాదవ్,కొంపల్లి జగదీష్,కాటేదాన్ డివిజన్ కార్మిక విభాగం అధ్యక్షుడు ఉప్పల్ శ్రీను,భాస్కర్,మల్లేష్ నేత,చిరంజీవి,రవీందర్ యాదవ్,కుమారస్వామి ,రామకృష్ణ, శివ,నరేష్,జగన్ ముదిరాజ్, శేఖర్,మధుచారి,జగదీష్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# కమలానగర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

**కమలానగర్,అక్టోబర్18(సూర్యరేఖ)**తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు,ప్రకృతి ఆరాధనకు,పూల వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాంగణంలో ఎల్లాపు సంఘం మహిళా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి,సంప్రదాయ పాటలు పాడుతూ మహిళలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎల్లాపు రాష్ట్ర సంఘం అధ్యక్షుడు డాక్టర్ మాదాసు సంజీవరావు ఆయన సతీమణి విజయలక్ష్మితో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఎల్లాపు భవన్ ట్రస్ట్ చైర్మన్‌ను ఘనంగా సత్కరించారు.ఎల్లాపు సంఘానికి విశిష్ట సేవలందిస్తూ,భవన నిర్మాణానికి స్థలం,ఇతర సహకారం అందించడంలో కీలకంగా నిలిచిన వారిని సత్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని మల్కా రమాదేవి పేర్కొన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని, మహిళల ఐక్యతకు,సామాజిక బంధాల బలోపేతానికి ఇలాంటి వేడుకలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులు వీర్ల సుధాకర్ రావు,రాజేశ్వరరావు, రాజేందర్ రావు,పెంచాల దేవేందర్ రావు, రామచంద్రరావుతో పాటు యశోద,వినోద,వసంత,





పద్మాదేవేందర్ రెడ్డి,పావనిరెడ్డి,రజిత,సురేందర్రావు, తిరుమల ప్రభాకర్, చిట్టి,రేణుక, సునీత,రాజేందర్ రావు,రాణి,రమ,నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జస్టిస్ నూనెపల్లి హరినాథ్



**అమీర్ పేట,అక్టోబర్18(సూర్యరేఖ)** అమీర్ పేట డివిజనులో సేవా భయ సేవా సంఘ్ నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నూనెపల్లి హరినాథ్ అమ్మవారిని దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఆల్ సెల్ కో-ఆర్డినే

## ఘనంగా బతుకమ్మ సంబరాలు..

**శివంపేట,అక్టోబర్18(సూర్యరేఖ)**





శివంపేట మండలంలోని చేన్నాపూర్ గ్రామంలో తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా జరుపుకునే బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా గ్రామంలోనే ఆడపడుచులందరూ తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతోపాటు గ్రామ సర్పంచ్ ఆకుల కొమరయ్య మరియు గ్రామఉపసర్పంచ్ శ్రీలత-శ్రీనివాస్,గుమ్ముల శంకరయ్య,పెద్ద శ్రీనివాస్ రాజు,రవి,కుమార్ చిన్నదాసు, మురళి,గౌతమ్, అభినవ్ అరవింద్,వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి:

**కలెక్టర్ కుమార్ దీపక్**



**బెల్లంపల్లి,అక్టోబర్18(సూర్యరేఖ)** బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.ఆదివారం బెల్లంపల్లిలోని 100పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, రోగుల పరిస్థితి,ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు.పండుగల సమయంలోనూ రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వైద్యులు తప్పనిసరిగా విధుల్లో అందుబాటులో ఉంటూ,రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి..

**సర్పంచ్ లైలా సురేష్**

**అజ్మీరా తండా జీపీలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు..**



**మరిపెడ,అక్టోబర్18 (సూర్యరేఖ)** తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలను పరిరక్షిస్తూ భావితరాలకు అందించాలని అజ్మీరా తండా సర్పంచ్ లైలా సురేష్ పిలుపునిచ్చారు.మరిపెడ మండలం అజ్మీరా తండా గ్రామ పంచాయతీ పరిధిలో జీన్యా తండాలో ఆదివారం నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఆమె పాల్గొని మహిళలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటలాడుతూ సంబరాలు జరుపుకున్నారు.మహిళల కోలాహలంతో గ్రామంలో పండుగ సందడి నెలకొంది.ఈ సందర్భంగా సర్పంచ్ లైలా సురేష్ మాట్లాడుతూ...బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి,ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.తరతరాలుగా వస్తున్న సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సంధ్య, మంగ,కవిత,అంగన్‌వాడీ టీచర్ కవిత,జీన్యతండా మహిళలు,తండా పెద్దలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ..

**పార్టీ నాయకులు కుకుట్ల రమేష్**




**అందోల్ ప్రతినిధి,అక్టోబర్18(సూర్యరేఖ)**అందోల్ గ్రామంలో బతుకమ్మ పండగ పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.రంగురంగుల పూలతో బతుకమ్మ పండుగని ఎంతో సంబరంగా చేశారు.సద్దుల బతుకమ్మ చివరి రోజు కావడంతో చిన్నారులు, ఆడపడుచులు,గ్రామ ప్రజలు బతుకమ్మను గంగమ్మ ఒడిలోకి వదిలేసి తమ ఇండ్లకు వెళ్ళేటప్పుడు మజ్జిగను తాగి ఎంతో ఆనందంగా వెళ్లారు.బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడంతో నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంగమేశ్వర్,అర్జున్, రవి,వెంకట్, అంతయ్య,లక్ష్మణ్,అభిరామ్,శ్రీనివాస్, అనిల్,రాకేష్,శ్రావణ్,బాలకృష్ణ,ఉదయ్ కిరణ్, చంద్రశేఖర్,భానుప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## మంద భవానిజగన్ అధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు..

**సికింద్రాబాద్,అక్టోబర్18(సూర్యరేఖ)**



తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని అంబర్ నగర్‌లో మహిళలు ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.మంద భవానిజగన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మలను అందంగా అలంకరించి,సంప్రదాయబద్ధంగా పండుగను జరుపుకున్నారు.రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ పాటలు పాడుతూ,ఆటపాటలతో సందడి చేశారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు,ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అందరూ కలిసి జరుపుకోవడం ఆనందాన్ని కలిగించింది.ఈ కార్యక్రమంలో మంద రాజేశ్వరి,మంద భవాని మురళి,ఆమంచ స్వరూప,రాజమణి,పావని, మంగ,రాజమణి,వేముల శ్వేత,లాలు,గాయత్రి, మమత,భాయ్,సుధారాణి,స్నేహిత ,వేముల అశ్విత తదితరులు పాల్గొన్నారు.

## అన్నమే పరబ్రహ్మం..అన్నదానమే మహాపుణ్యం

**దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలి..**

**జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావు**

**12వ వార్డులో భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా దేవీనవరాత్రి ఉత్సవాలు..**





**మరిపెడ,అక్టోబర్18( సూర్యరేఖ)** అన్నమే పరబ్రహ్మ స్వరూపమని, అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని, దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు.మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని12వ వార్డు ఎర్రగడ్డ బజార్ లో భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీనవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన మహాఅన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహాఅన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నవీన్‌రావు మాట్లాడుతూ...ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని పేర్కొన్నారు.దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గంట్ల గౌతంరెడ్డి,మాజీ కౌన్సిలర్ బయ్య బిక్షం,బయ్య ఉపేందర్,గంట్ల మహిపాల్‌రెడ్డి,రేఖదుర్గయ్య,రేఖ వెంకటేశ్వర్లు,సురేష్, దుర్గయ్య,తొట్ల లింగయ్య,చిందుల గణేష్,నవీన్,బయ్య జగదీష్, తమ్మనబోయిన ఉమేష్,గంధ సిరి లింగమూర్తి,ఉద్గుల రాజు,బయ్య మల్లేశం, ఉపేందర్,మహేష్,పరమేష్,ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మెహదీపట్నం విద్యుత్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు..



**రాజేంద్రనగర్,అక్టోబర్18(సూర్యరేఖ)** మెహదీపట్నంలోని విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.డివిజనల్ ఇంజనీర్ టి.శ్రీధర్,జూనియర్ అకౌంట్స్ అధికారులు మల్లేష్,శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో కార్యాలయ మహిళా ఉద్యోగులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళా ఉద్యోగులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పండుగ సంబరాలను జరుపుకున్నారు.సంప్రదాయ పండుగను కార్యాలయ సిబ్బంది అందరూ కలిసి ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.ఈ వేడుకలు కార్యాలయంలో పండుగ వాతావరణాన్ని నింపాయి.

## మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో నూతన సీసీ రోడ్ల పరిశీలన..

**విమర్శలు పక్కనపెట్టి అభివృద్ధికి సహకరించాలి:**

**కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లక్ష్మారెడ్డి**



**రాజేంద్రనగర్,అక్టోబర్18(సూర్యరేఖ)** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని కట్టమైసమ్మ ఆలయం సమీపంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానికంగా చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చించారు.అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కల్లెం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... గత పదేళ్లుగా అధికారంలో ఉన్న స్థానిక కార్పొరేటర్ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే వెంట ఉన్న నాయకులు ప్రస్తుతం డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.ఇన్నేళ్లుగా ప్రజా సమస్యలు ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు.రాజకీయ విమర్శలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. పార్టీలకు,రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.

## అందోల్ గ్రామంలో బతుకమ్మ సంబరాలలో డీజే పాటలకు,బ్యానర్ లకు పరిమితమైన నాయకులు .

**మంచినీటి సదుపాయం లేకపోవడంతో చిన్నారులు, మహిళలు ఇబ్బంది పద్దారు..**





**అందోల్ ప్రతినిధి, అక్టోబర్18 (సూర్యరేఖ)** అందోల్ గ్రామంలో బతుకమ్మ సంబరాల్లో డీజే పాటలకు,బ్యానర్లకు పరిమితమైన నాయకులు..కానీ త్రాగే నీరు లేకపోవడంతో చిన్నారులు,మహిళలు మహిళలు తీవ్ర ఇబ్బంది పడ్డారు.డీజే పాటలతో మహిళలు ఆటలు పాటలు,డాన్సులు చేస్తున్న సమయంలో నాయకులు మధ్యలోనే వెళ్ళిపోయారు.సందర్భంగా మహిళలు మాట్లాడుతూ...ఈ బతుకమ్మ గట్టు దగ్గర ఎప్పుడైనా త్రాగే నీరు ఏర్పాటు చేసేవారు.ఇప్పుడు మాత్రం నిర్లక్ష్యంగా నాయకులు వ్యవహరించినట్టు వాపోయారు.మహిళలు దప్పికతో ఇబ్బంది పడుతూ బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేసి వెళ్లిపోయారు.

## ప్రజాభవన్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు..





**హైదరాబాద్,అక్టోబర్18(సూర్యరేఖ)** ప్రజాభవన్ లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క,మహిళ కమిషన్ సభ్యురాలు ఏ. సదాలక్ష్మి,పిసిసి ప్రధాన కార్యదర్శి సంధ్యారెడ్డి, మహిళా నాయకురాలు రమ్యారావు,ఇందిరా శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ లో ఘనంగా శ్రీదుర్గాష్టమి వేడుకలు..





**బండ్లగూడ,అక్టోబర్18(సూర్యరేఖ)** కిస్మత్ పూర్ విద్యుత్ సబ్ స్టేషన్ లో శ్రీదుర్గాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో అధికారులు,ఉద్యోగులు నిర్వహించారు .సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీదుర్గాష్టమి వేడుకల్లో రాజేంద్రనగర్ విద్యుత్ సబ్ డివిజన్ ఏడిఈ సత్యనారాయణ,విద్యుత్ ఉద్యోగ 1104 సంఘం నేత ఎం.భాస్కర్ రెడ్డి,యూనియన్ ప్రతినిధులు నరేందర్,విజయ్,ఉద్యోగులు సత్యనారాయణ, ఇబ్బంది విష్ణువర్ధన్ రెడ్డి,సుధాకర్,తేజ,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## అందోల్ గ్రామంలో బతుకమ్మ ఎత్తుకున్న 7వ వార్డు

### కౌన్సిలర్ తోట్ల మమత రామకృష్ణ.



**అందోల్ ప్రతినిధి,అక్టోబర్18 (సూర్యరేఖ)** అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి.రంగు రంగుల పూలతో పువ్వులతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటతో ఆనందోత్సవాలతో మధ్య జరుకునే పండగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు పత్రికగా నిలుస్తుందని కౌన్సిలర్ తోట్ల మమత రామకృష్ణ అన్నారు.ఈ వేడుకలు సద్దుల బతుకమ్మ గంగమ్మ ఒడిలోకి నిమజ్జనం చేశారు.గ్రామ ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు పద్మారావుగౌడ్





**సికింద్రాబాద్, అక్టోబర్18 (సూర్యరేఖ)** సికింద్రాబాద్ అడ్డగుట్టలోని పహాడీ హనుమాన్ దేవాలయం వద్ద ఆదివారం రాత్రి జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావుగౌడ్ పాల్గొని సందడి చేశారు.పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పద్మారావుగౌడ్ బతుకమ్మ ఆడి అందరినీ హుషారెత్తించారు. మాజీ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీశ్రీనివాస్, పహాడీ హనుమాన్ డెవలప్మెంట్ కమిటీ ఛైర్మన్ నక్క మధుసూదన్ రావుతో పాటు మహిళా నేతలు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ డివిజన్ ప్రజలకు,బతుకమ్మ,దసరా పండుగ శుభాకాంక్షలు :

### తెలంగాణ ఉద్యమ నాయకుడు ఎర్రోళ్ల యాదయ్య



**రాజేంద్రనగర్,అక్టోబర్18(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ డివిజన్ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ,కార్యకర్తలకు మహిళా సోదరీమణులకు, తెలంగాణ ఉద్యమ నాయకుడు, గగన్ పహాడ్ నివాసి ఎర్రోళ్ల యాదయ్య బతుకమ్మ ఉత్సవాలు,దసరా పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా అమ్మవారి దయ ప్రతి ఒక్కరిపై ఉండాలని పూజలు చేశారు.వర్షాలు సమృద్ధిగా కురవాలని,కరువు కాటకాలనుంచి ప్రజలను తప్పించాలని అమ్మవారికి మొక్కుకున్నారు.తెలంగాణ రాష్ట్ర సాధకులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందిందని గుర్తు చేసుకున్నారు.తిరిగి రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు కావాలని,అందుకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని పూజలు చేశారు.పోరాడి సాధించుకున్న తెలంగాణ కొందరికి లాభం చేకూర్చే విధంగా కాకుండా, ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆర్థిక అభివృద్ధి చెందాలని,అన్ని రంగాలు విలసిల్లాలని అమ్మవారికి మొక్కులు చెల్లించారు.రాజేంద్రనగర్ డివిజన్ లోని వివిధ బస్తీల్లో జరిగిన బతుకమ్మ వేడుకలలో,గగన్ పహాడ్ లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో ఎర్రోళ్ల యాదయ్య పాల్గొని పూజలు చేశారు.

## శ్రీరేణుక నిలయం అపార్ట్మెంట్లో దేవులపల్లి స్వాతి,సి.ప్రవల్లిక,ల అద్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు..



**శేరిలింగంపల్లి,అక్టోబర్18(సూర్యరేఖ)** గోపీనగర్ లింగంపల్లిలోని శ్రీరేణుక నిలయం అపార్ట్మెంట్లో బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.దేవులపల్లి స్వాతి,సి.ప్రవల్లిక,ల ఆధ్వర్యంలో ఈ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సంబరాల్లో అపార్ట్మెంట్ సభ్యులతో పాటు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రంగురంగుల పూలతో అద్భుతంగా తీర్చిదిద్దిన బతుకమ్మల చుట్టూ చేరి,మహిళలు సాంప్రదాయబద్ధంగా పాటలు పాడుతూ,చప్పట్లు కొడుతూ ఉల్లాసంగా బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... కాలనీ వాసులంతా ఒకేచోట చేరి,అమ్మవారి ఆశీస్సులతో ఈ బతుకమ్మ పండుగను ఇంత ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ వేడుక కాలనీలో సరికొత్త ఉత్సాహాన్ని నింపిందని,అందరిపై అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం పాల్గొన్న వారందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.

## దసరాకు హైడ్రా పోలీస్ స్టేషన్



**హైదరాబాద్ :** హైడ్రా పరిధిలోని సరస్సులు, చెరువులు, రోడ్లు, పార్కులు, లేఅవుట్‌లలోని ఖాళీ స్థలాలను ఆక్రమించిన వారిపై క్రిమినల్? కేసులు నమోదు చేయడానికి హైడ్రా పోలీస్? స్టేషన్? సిద్ధమవుతోంది. ఇటీవల అమల్లోకి వచ్చిన క్యూర్? చట్టంతో, హైడ్రా కోసం ప్రత్యేక పోలీస్? స్టేషన్? ఏర్పాటు చేయడం, అధికారాలపై స్పష్టత ఇవ్వడం జరిగింది. అయితే, ఈ చట్టాన్ని ఎలా అమలు చేయాలో సంబంధించి మార్గదర్శకాలు త్వరలో విడుదల కానున్నాయి. దసరా పండుగకు ముందు లేదా పండుగ తర్వాత ఈ కార్యకలాపాలు ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో, హైడ్రా, మూడు మున్సిపల్? కార్పొరేషన్ల అధికారుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల్లో హైడ్రా పరిధి, క్యూర్? చట్టం కల్పించిన అధికారాలు, వాటిని ఎలా అమలు చేయాలో వివరిస్తారు. సెక్షన్? 241(3) ప్రకారం, క్యూర్? చట్టంలోని 28వ అధ్యాయం, సెక్షన్? 241(3) హైడ్రా స్పష్టం చేస్తోంది. ఈ సెక్షన్ల కింద క్రిమినల్? కేసులు నమోదు చేయవచ్చు. ప్రభుత్వ ఉద్యోగి విధులను అడ్డుకోవడం, ఉద్యోగిపై దాడి చేయడం, జలాశయాలను కలుషితం చేయడం వంటి చర్యలకు ఈ సెక్షన్లు వర్తిస్తాయి. అయితే, ప్రజలు ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా లేదా కమిషనర్? సిఫార్సుతో కేసులు నమోదు చేయాలా అనే విషయాన్ని ప్రభుత్వం స్పష్టం చేయాల్సి ఉంది. ఈ కేసులపై నాంపల్లిలోని తొమ్మిది మెట్రోపాలిటన్? మెజిస్ట్రేట్? కోర్టులో విచారణ జరగనుంది. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై రెవెన్యూ అధికారులు ఇచ్చే ఫిర్యాదుల ఆధారంగా హైడ్రా చర్యలు తీసుకుంటుందని కమిషనర్? ఏవీ.రంగనాథ్? తెలిపారు. కప్రా చెరువు పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయని, రూ.35 కోట్ల ఖర్చుతో చేపట్టిన ఈ పనులు 450 రకాల వలస పక్షులకు ఆవాసంగా మారాయని హైడ్రా బుధవారం మీడియాకు వెల్లడించింది. హైడ్రా ఇప్పటికే వందల ఎకరాల భూములను, పలు చెరువులు, పార్కులు, నాలాలు అన్యాక్రాంతం కాకుండా సంరక్షించిందని కమిషనర్? రంగనాథ్? వివరించారు. వేర్వేరు పోలీస్ స్టేషన్‌లో 50కి పైగా కేసులు విచారణలో ఉన్నాయని ఆయన తెలిపారు. హైడ్రా పోలీస్ స్టేషన్?అందుబాటులోకి వస్తే, ఆయా కేసులన్నీ హైడ్రాకు బదిలీ అవుతాయని గతంలో వివరించారు. కొత్త కేసులు వేగంగా నమోదవుతాయని రంగనాథ్ పేర్కొన్నారు. సమస్య మూలాల్లోకి వెళ్లి చెరువుల ఆక్రమణలను అడ్డుకోవడం, నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతున్న అధికారులను, సిబ్బందిని, ఆక్రమణదారులను పక్కా ఆధారాలతో జైలుకు పంపడమే లక్ష్యమని రంగనాథ్ తెలిపారు.

## దామరగిద్దలో పండుగ సాయన్న జయంతి సందర్భంగా ఫొటోల పంపిణీ..

### ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండాలి..

### పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలి:

### గవినోళ్ల శ్రీనివాస్



**దామరగిద్ద,అక్టోబర్18(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం జిల్లా కన్వీనర్, లింగారెడ్డిపల్లి సర్పంచ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ నెల 22న పండుగ సాయన్న జయంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్న నేపథ్యంలో నారాయణపేట జిల్లాలోని అన్ని గ్రామాలకు పండుగ సాయన్న ఫొటోలను పంపిణీ చేయాలనే ఉద్దేశంతో దామరగిద్ద మండలంలోని వివిధ గ్రామాలకు ఫొటోలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన నారాయణపేట నియోజకవర్గ ఇన్‌చార్జి,ముదిరాజ్ రాష్ట్ర నాయకుడు,బాపన్‌పల్లి సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ... ముదిరాజ్‌లు ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.తమ పిల్లలకు నాణ్యమైన విద్య అందించి ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించాలని సూచించారు.విద్య,విజ్ఞానం,సామాజిక చైతన్యంతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.యువత మద్యానికి బానిసలు కాకుండా మంచి అలవాట్లను అలవర్చుకుని జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు.దామరగిద్ద సింగిల్ విండో అధ్యక్షుడు,ముదిరాజ్ రాష్ట్ర నాయకుడు పుట్టి ఇదప్ప మాట్లాడుతూ...ముదిరాజ్‌లు సామాజికంగా,రాజకీయంగా చైతన్యం పొందాలని,జాతి ఐక్యతను కాపాడుకుంటూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.పండుగ సాయన్న జయంతి,వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిన తెలంగాణ ప్రభుత్వానికి,మంత్రి శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు. కాందేన్‌పల్లి సర్పంచ్,సక్కలోనిపల్లి సర్పంచ్,ఉపాధ్యాయుడు సుదర్శన్ తదితరులు మాట్లాడుతూ... ముదిరాజ్‌ల ఐక్యత,సామాజిక అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.రాబోయే శాసనసభ ఎన్నికల్లో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నాయకుడిని అసెంబ్లీకి పంపేందుకు సమాజమంతా ఐక్యంగా కృషి చేయాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో క్యాతన్‌పల్లి సర్పంచ్ గోవిందు,బొడ్డు జల్లప్ప, మాణిక్యప్ప,నీలి వెంకట్రాములు, వివిధ గ్రామాల సర్పంచులు,ఉపసర్పంచులు,అంజి తదితరులు పాల్గొన్నారు.

## సెక్షన్ 22-ఎ ప్లాట్ల రిజిస్ట్రేషన్లకు సాఫ్ట్‌వేర్ మోక్షం!

**హైదరాబాద్ :** తెలంగాణలో సరైన అనుమతులు, అప్రూవ్డ్ లేఅవుట్లు ఉన్నప్పటికీ, సెక్షన్ 22-ఎ చట్టపరమైన ఆంక్షల కారణంగా సంవత్సరాలుగా రిజిస్ట్రేషన్లు కాకుండా ఆగిపోయిన వేలాది ఆస్తుల యజమానులకు రాష్ట్ర ప్రభుత్వం ఊరట కల్పించనుంది. చట్టబద్ధమైన ప్లాట్లు ఉన్నప్పటికీ సాంకేతిక, రికార్డు లోపాల వల్ల క్రయవిక్రయాలు జరగక ఇబ్బంది పడుతున్న సామాన్యుల కష్టాలను తొలగించేందుకు రెవెన్యూ శాఖ రంగంలోకి దిగింది. ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపే దిశగా రిజిస్ట్రేషన్ శాఖ ప్రత్యేకంగా ఒక సరికొత్త సాఫ్ట్‌వేర్ మాడ్యూల్‌ను సిద్ధం చేస్తోంది.గతంలో ప్రభుత్వ భూములు, వివాదాస్పద స్థలాలు లేదా ఇనామ్ భూముల ముసుగులో చాలా వరకు చట్టబద్ధమైన లేఅవుట్లు కూడా సెక్షన్ 22-ఎ జాబితాలో చేరిపోయాయి. దీనివల్ల పక్కా ప్లాట్లు కొనుగోలు చేసిన మధ్యతరగతి ప్రజలు, చిన్న రియల్టర్లు తమ ఆస్తులను అమ్ముకోలేక, బ్యాంకుల నుంచి గృహ రుణాలు పొందలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధికారుల చుట్టూ తిరిగినా పరిష్కారం దొరకని ఈ దీర్ఘకాలిక సమస్యను గుర్తించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, అర్హమైన ఆస్తులను ఆ నిషేధిత జాబితా నుంచి తొలగించడానికి పకడ్బందీ విధివిధానాలను రూపొందించింది.ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించే ఉద్దేశంతోనే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ ఒక అత్యాధునిక సాఫ్ట్‌వేర్ మాడ్యూల్‌ను అభివృద్ధి చేస్తోంది. దీని ద్వారా ఎంపిక చేసిన ఆస్తులకు సంబంధించిన అసలైన డాక్యుమెంట్లు, ఆమోదించిన లేఅవుట్ పత్రాలు, రెవెన్యూ రికార్డులను ఈ కొత్త పోర్టల్‌లో డిజిటలైజ్ చేసి పరిశీలిస్తారు. అన్ని అర్హతలు సక్రమంగా ఉన్నట్లు తేలితే, ఆటోమేటిక్‌గా ఆ ప్లాట్లను 22-ఎ నిషిద్ధ జాబితా నుంచి తొలగించేలా ఈ సాఫ్ట్‌వేర్‌ను డిజైన్ చేశారు. దీనివల్ల అవినీతికి ఆస్కారం లేకుండా, మానవ ప్రమేయం లేకుండా పారదర్శకంగా క్లియరెన్స్ లభిస్తుంది.ఈ ప్రత్యేక సాఫ్ట్‌వేర్ మాడ్యూల్ అందుబాటులోకి వస్తే, రాష్ట్రవ్యాప్తంగా చిక్కుల్లో పడి ఉన్న వేల ఎకరాల ఆస్తుల క్రయవిక్రయాలకు మార్గం సుగమమవుతుంది. రియల్ ఎస్టేట్ రంగంలో ఊచకోత కోస్తున్న నిరుత్సాహం తొలగిపోయి, లావాదేవీలు మళ్లీ పుంజుకుంటాయని నిపుణులు భావిస్తున్నారు. తద్వారా వేలాది మంది గృహ కొనుగోలుదారులకు చట్టబద్ధమైన యాజమాన్య హక్కులు దక్కడంతో పాటు ప్రభుత్వానికి కూడా రిజిస్ట్రేషన్ల రూపంలో భారీగా ఆదాయం సమకూరే అవకాశం ఉంది.

## దసరా పండుగ సందర్భంగా ఓపీ సేవల

**వరంగల్ :** ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తోంది. ఈ క్రమంలో వరంగల్?లోని సూపర్? స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణాన్ని పూర్తి చేసి, దసరా పండుగ సందర్భంగా ఓపీ సేవలను ప్రారంభించడానికి సిద్ధమవుతోంది. వరంగల్?లోని ఎంజీఎం ఆస్పత్రి భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం త్వరగా సూపర్? స్పెషాలిటీ ఆస్పత్రి భవనంలో వైద్య విభాగాలను తరలించి, సేవలు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఇన్?ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. 24 అంతస్తులతో నిర్మితమవుతున్న ఈ ఆస్పత్రిలో ముందుగా ఓపీ సేవలను ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ ఏడాది దసరా నుంచి సేవలు అందుబాటులోకి రానున్నాయి. నవంబర్ చివరి నాటికి లేదా డిసెంబర్?లో పూర్తిగా వైద్య సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. గురువారం, మంత్రి సీతక్క మరియు పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి నూతన ఆస్పత్రి భవనాన్ని పరిశీలించారు. ఓపీ సేవలను ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు మరియు జాగ్రత్తలపై ఆమె కొన్ని సూచనలు చేశారు.మాజీ బీఆర్?ఎస్? ప్రభుత్వం కేవలం జీవోలు ఇచ్చి నిర్మాణాలను అసంపూర్తిగా వదిలేసిందని మంత్రి సీతక్క ఆరోపించారు. నిర్మాణాలను మొండి గోడల దశలో విడిచిపెట్టారని ఆమె పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని, ఆటంకాలు లేకుండా నిర్మాణాన్ని పూర్తి చేశామని ఆమె వెల్లడించారు. మంత్రుల వెంట ఎంపీ బలరాం నాయక్, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్? రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ ?రెడ్డి, రేవూరి ప్రకాశ్? రెడ్డి, నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజ్? సారయ్య, కుడా ఛైర్మన్? సుధారాణి, కలెక్టర్?లు సత్య శారద, చాహత్?భాజ్?పాయ్? తదితరులు ఉన్నారు.వరంగల్? సెంట్రల్? జైలు స్థలంలో 56 ఎకరాల విస్తీర్ణంలో రూ.1,150 కోట్ల వ్యయంతో 2021లో ఈ సూపర్? స్పెషాలిటీ ఆస్పత్రి పనులు ప్రారంభించారు. ప్రస్తుతం ఈ నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి.

# పూల సోయగంలో తెలంగాణ సంస్కృతి..సద్దుల వాయనంలో ఆత్మీయత..





## సంప్రదాయాల సందడితో,ఆటపాటలతో మార్మోగిన పల్లెలు,పట్టణాలు

## పూల పండుగలో ఆడపడుచుల సందడి..

## సద్దుల నైవేద్యాలతో సంప్రదాయాల పరిమళం

## పూలవనంగా తెలంగాణ..సద్దుల బతుకమ్మతో సంబురాలకు ముగింపు

**మందమర్రి,అక్టోబర్18(సూర్యరేఖ)** పూలతో ప్రకృతిని కొలుస్తూ..పాటలతో సంప్రదాయాలను పలికిస్తూ..ఆత్మీయతతో బంధాలను పెనవేసుకుంటూ సాగిన బతుకమ్మ సంబురాలు సద్దుల బతుకమ్మతో అంబరాన్నంటాయి. తొమ్మిది రోజుల పాటు మందమర్రి పట్టణంలో,పల్లెలలో పండుగ శోభతో నింపిన పూల పండుగ ఆదివారం మహిళల కోలాహలం,జానపద గీతాల నడుమ ముగిసింది. రంగురంగుల పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలు, వాటి చుట్టూ ఆడిపాడిన మహిళలు,మారుమోగిన సంప్రదాయ పాటలు పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చెరువుల వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాట్లు పూల సందడితో కళకళలాడగా, తెలంగాణ సంస్కృతిలోని అసలైన అందం మరోసారి ఆవిష్కృతమైంది.

### పూల పేర్పులో సృజన..ఆటపాటల్లో ఆనందం

బతుకమ్మ అంటే పూలను ఒకచోట పేర్చడం మాత్రమే కాదు..ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని,మహిళల ఆత్మీయతను చాటిచెప్పే అపురూపమైన సాంస్కృతిక వేడుక.తంగేడు, గునుగు,బంతి,చామంతి తదితర పూలను వరుసలుగా అందంగా అమర్చి బతుకమ్మలను సిద్ధం చేయడం నుంచి వాటి చుట్టూ వలయంగా చేరి పాటలు పాడటం వరకు ప్రతి అంశంలోనూ ప్రత్యేకత కనిపించింది.పూల రంగులు,మహిళల సంప్రదాయ వస్త్రధారణ, గాజుల సవ్వడులు,చప్పట్ల లయలు పండుగ వాతావరణాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చాయి.

### పాటల్లో జానపద వైభవం..సంప్రదాయాల్లో తెలంగాణ సొబగు

బతుకమ్మ పాటలు తెలంగాణ ప్రజల జీవన విధానానికి,సామాజిక సంబంధాలకు అద్దం పడతాయి.పల్లె జీవితం,ప్రకృతి అందాలు,కుటుంబ బంధాలు, మహిళల భావోద్వేగాలు జానపద గీతాల్లో ప్రతిధ్వనిస్తాయి. తరతరాలుగా వస్తున్న పాటలను సామూహికంగా ఆలపించడం ద్వారా సాంస్కృతిక వారసత్వం ఒక తరం నుంచి మరో తరానికి చేరుతోంది.భిన్నమైన కుటుంబ నేపథ్యాలు, ఆర్థిక స్థితిగతులు ఉన్నప్పటికీ మహిళలంతా ఒకచోట చేరి వేడుకల్లో భాగస్వాములు కావడం బతుకమ్మ గొప్పతనాన్ని చాటుతోంది.

### సద్దుల నైవేద్యం..పంచుకున్న ఆత్మీయత

తొమ్మిది రోజుల వేడుకలకు ముగింపుగా నిర్వహించే సద్దుల బతుకమ్మలో నైవేద్యాలకు విశిష్ట స్థానం ఉంది. సాంప్రదాయ పద్ధతిలో సిద్ధం చేసిన సద్దులు, పిండి వంటలు,పులిహోర,దద్దోజనం తదితర పదార్థాలను గౌరమ్మకు సమర్పించి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇచ్చిపుచ్చుకునే సంప్రదాయం ద్వారా అనుబంధాలను బలోపేతం చేసుకుంటూ,సంతోషాలను అందరితో పంచుకోవాలనే భావనను బతుకమ్మ చాటిచెబుతోంది.

### తొమ్మిది రోజుల సంబరం..మనసుల్లో చెరగని ముద్ర

బతుకమ్మ వేడుకలు ముగిసినా వాటి వెనుక ఉన్న సాంస్కృతిక సందేశం మాత్రం ప్రజల మనసుల్లో నిలిచిపోనుంది.పూలతో ప్రకృతిని ఆరాధించడం, పాటలతో సంప్రదాయాలను కాపాడుకోవడం, సామూహిక వేడుకలతో సామాజిక బంధాలను బలోపేతం చేసుకోవడం ఈ పండుగ అందించే ప్రధాన సందేశాలు.మహిళల సృజనాత్మకతకు, ఆత్మీయతకు,ఐక్యతకు వేదికగా నిలిచే బతుకమ్మ తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి చాటిచెప్పే సాంస్కృతిక ప్రతీకగా నిలుస్తోంది.ప్రకృతిని పూజించే మనసు, సంస్కృతిని కాపాడే సంకల్పం, ఆడపడుచుల ఆనందాన్ని పంచుకునే ఆత్మీయత కలగలిసిన బతుకమ్మ తెలంగాణ జీవన వైభవానికి నిలువుటద్దంగా మరోసారి నిలిచింది.

# ప్రకృతి పండుగ బతుకమ్మ.. తెలంగాణ సంస్కృతికి ప్రతీక





## సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాలి..

## ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్

## మరిపెడలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు..

**మరిపెడ,అక్టోబర్18(సూర్యరేఖ)** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతిరూపమని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు.మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణ,మరిపెడ శివాలయం దేవుని మన్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఆయన పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు.బతుకమ్మ పాటలు పాడుతూ మహిళలను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తొమ్మిది రోజులపాటు గౌరమ్మను పూజిస్తూ, ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో జరుపుకునే ఈ పండుగకు తెలంగాణలో ప్రత్యేక స్థానం ఉందన్నారు.ప్రకృతిని ఆరాధిస్తూ,పూలను దేవతగా పూజించే గొప్ప సంప్రదాయం తెలంగాణ సంస్కృతిలో అంతర్భాగమని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు,ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బతుకమ్మ వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను, ఆత్మీయతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్‌రెడ్డి,వైస్ చైర్‌పర్సన్ కాలం సునీత రవీందర్‌రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పానుగోతు రాంలాల్, కౌన్సిలర్లు జాటోతు సురేష్,మెరుగు రాము,పానుగోతు రాములు, ఇస్లావత్ తిరుపతి, గంటల గౌతమ్ రెడ్డి,సత్యవతి యుగంధర్,కాంతమ్మ, కరణ్‌సింగ్, గుగులోత్ నీలా లచ్చిరాం, లూనావత్ జియో రమేష్,కోఆప్షన్ సభ్యుడు గుండగాని వెంకన్న, నాయకులు గంధసిరి అంబరీష, అఫ్జల్,అప్సర్,కుడితి నరసింహ రెడ్డి,దేవరశెట్టి లక్ష్మీనారాయణ, వేర్మరెడ్డి సంతోష్ రెడ్డి,ముదిరెడ్డి నరేష్ రెడ్డి,అలువాల ఉపేందర్ ప్రజాపతి,గుండగాని వేణు,గంధసిరి భిక్షపతి,రవికాంత్,బోడ రవి, అనంతగిరి శీను,ప్రమోద్, గుంటి రవి, బానోత్ చిన్న, బోడ రమేష్, తాడూరి రమేష్,బోడ మేఘ్య శ్రీను, నిర్వాహకులు,నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్‌సిటీకి సీఎం రేవంత్

-మొదటిపేజీ తరువాయి

కీలక కేంద్రంగా భారత్ ఫ్యూచర్‌సిటీని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో మౌలిక సదుపాయాల కల్పన, పోలీసు వ్యవస్థ బలోపేతం, నైపుణ్యాభివృద్ధి సంస్థల ఏర్పాటు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తోంది. ముఖ్యమంత్రి పర్యటనలో చేపట్టనున్న కార్యక్రమాలు ఈ లక్ష్యాలకు అనుగుణంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి

### పోలీస్ కమిషనరేట్ ప్రారంభోత్సవం

ఫ్యూచర్‌సిటీలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంలో కొత్త పోలీస్ కమిషనరేట్ కీలక పాత్ర పోషించనుంది. ఈ కమిషనరేట్ ప్రారంభంతో సంబంధిత ప్రాంతంలో పోలీసు పరిపాలనను మరింత సమర్థంగా నిర్వహించేందుకు అవసరమైన వ్యవస్థకు ఊతం లభించనుంది. ఫ్యూచర్‌సిటీ పరిధిలో భవిష్యత్తులో పారిశ్రామిక సంస్థలు, విద్యాసంస్థలు, వాణిజ్య కేంద్రాలు, నివాస ప్రాంతాలు అభివృద్ధి చెందనున్న నేపథ్యంలో శాంతిభద్రతలకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడుతోంది. పెట్టుబడులు పెట్టే సంస్థలకు అనుకూలమైన వాతావరణం కల్పించడంతో పాటు స్థానిక ప్రజలకు భద్రత కల్పించడం కూడా పోలీసు వ్యవస్థ ముందున్న ముఖ్యమైన బాధ్యత.

కొత్త కమిషనరేట్ ద్వారా పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం, ఫిర్యాదుల పరిష్కారం, నేరాలపై పర్యవేక్షణ, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించడం వంటి అంశాల్లో మెరుగుదల సాధించే అవకాశం ఉంది. అయితే, కమిషనరేట్ పరిధి, అధికారుల నియామకాలు, పోలీస్ స్టేషన్ల వివరాలపై అధికారిక ప్రకటన వెలువడిన తర్వాత పూర్తి స్పష్టత రానుంది.

### యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీపై దృష్టి

ముఖ్యమంత్రి పర్యటనలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ సందర్శన మరో కీలక అంశంగా నిలవనుంది. మారుతున్న పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందించడం, ఉద్యోగాలకు అవసరమైన ప్రాయోగిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం ఈ తరహా విద్యాసంస్థల ప్రధాన ఉద్దేశం. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కేవలం విద్యార్హతలతో పాటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కూడా కీలకంగా మారాయి.

# టామ్‌కామ్ వ్యవహారంపై సీఐడీ విచారణ జరిపించాలి

-మొదటిపేజీ తరువాయి

ఈ వ్యవహారంలో వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడానికి సీఐడీతో లేదా న్యాయ విచారణతో దర్యాప్తు జరిపించాలని, బాధ్యులుగా తేలిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విదేశీ ఉద్యోగాల కల్పనకు సంబంధించి ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసి, నియామక ప్రక్రియ, వసూళ్లు, ఉద్యోగాల పురోగతిపై పూర్తి వివరాలు వెల్లడించాలని కోరారు.

### నిరుద్యోగులకు అండగా ఉంటాం

విదేశాల్లో ఉద్యోగాలు సాధించాలనే ఆశతో యువత అప్పులు చేసి, కుటుంబ ఆస్తులు తాకట్టు పెట్టి డబ్బులు చెల్లించడం ఆందోళనకరమని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బాధితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. బాధితుల సమస్యలను పరిష్కరించే వరకు బీఆర్‌ఎస్ వారి పక్షాన నిలబడి పోరాడుతుందని స్పష్టం చేశారు. అయితే, ఈ ఆరోపణలపై ప్రభుత్వం లేదా టామ్‌కామ్ సంస్థ అధికారికంగా స్పందించిన వివరాలు అందుబాటులో ఉన్న సమాచారంలో లేవు. ఆరోపణలపై అధికారిక విచారణ జరిగితేనే వసూళ్లు, ఉద్యోగ నియామకాల పరిస్థితి, బాధ్యత వహించాల్సిన వ్యక్తుల వివరాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

### అసలేంటి టామ్‌కామ్?

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) విదేశాల్లో ఉద్యోగాలు కోరుకునే రాష్ట్ర యువతకు అవకాశాలు కల్పించేందుకు పనిచేసే సంస్థ. విదేశీ ఉద్యోగాల నియామక ప్రక్రియలో మధ్యవర్తుల మోసాలను తగ్గించడం, అభ్యర్థులకు సరైన మార్గదర్శకత్వం అందించడం దీని ప్రధాన ఉద్దేశం. అధికారిక ప్రక్రియ ద్వారా అభ్యర్థుల వివరాలను నమోదు చేసుకుని, వారి అర్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా విదేశీ ఉద్యోగావకాశాల గురించి సమాచారం అందించడం, నియామక ప్రక్రియలో సహకరించడం వంటి సేవలను ఈ సంస్థ అందిస్తుంది. అయితే, ప్రతి ఉద్యోగానికి సంబంధించిన అర్హతలు, ఎంపిక విధానం, ఫీజులు, నియామక గడువులు వేర్వేరుగా ఉండవచ్చు. అభ్యర్థులు అధికారిక ప్రకటనలను పరిశీలించి, చెల్లింపులకు సంబంధించిన రసీదులు, ఒప్పందాలు భద్రపరచుకోవడం ముఖ్యం.

### టామ్‌కామ్ ద్వారా ఏయే దేశాల్లో ఉద్యోగావకాశాలు?

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా, ఒమన్, బహ్రెయిన్, ఖతర్, కువైట్ వంటి గల్ఫ్ దేశాలతో పాటు జర్మనీ, జపాన్, పోర్చుగల్, ఇజ్రాయెల్ తదితర దేశాల్లోనూ నైపుణ్యం కలిగిన అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా టామ్‌కామ్ పనిచేస్తోంది. ఆయా దేశాల్లోని సంస్థలు అవసరమైన ఉద్యోగుల నియామకం కోసం టామ్‌కామ్‌ను సంప్రదించే అవకాశం ఉంది. విదేశీ ఉద్యోగాల కోసం ప్రయత్నించే యువత నియామక సంస్థ విశ్వసనీయతను, ఉద్యోగ ఒప్పందంలోని నిబంధనలను, వీసా వివరాలను, వసూలు చేసే మొత్తానికి సంబంధించిన అధికారిక ఆధారాలను తప్పనిసరిగా పరిశీలించాలి. ముఖ్యంగా ప్రభుత్వ సంస్థ పేరు మీద డబ్బులు చెల్లించే ముందు సంబంధిత అధికారిక వెబ్‌సైట్ లేదా కార్యాలయం ద్వారా వివరాలను నిర్ధారించుకోవాలి. మొత్తంగా, టామ్‌కామ్ ద్వారా జర్మనీ ఉద్యోగాల కోసం డబ్బులు చెల్లించిన యువతకు న్యాయం చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆరోపణలపై విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించడం, బాధితుల సమస్యలను పరిష్కరించడం ఇప్పుడు కీలకంగా మారింది.

# ముంచుకొస్తున్న ఎల్‌నినో ముప్పు



ఎల్‌నినో తెలంగాణ రాష్ట్రంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. ఇటీవల కాలంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జలాశయాల్లోని భూగర్భ జలాలు క్రమంగా అడుగంటుతున్నాయి. సాధారణంగా వేసవిలో తలెత్తే నీటి సమస్య ఇప్పుడే ముంచుకొస్తోంది. రాబోయే రోజుల్లో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందనే అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉన్న పరిమితమైన నీటి వనరులను అవసరం మేరకు మాత్రమే వాడుకుని, నీటి వృథాను అరికట్టడం ద్వారా మాత్రమే ఈ గడ్డు పరిస్థితి నుంచి బయట పడగలం. ప్రభుత్వం సరఫరా చేస్తున్న తాగునీటిని ఇతర అవసరాలకు వాడొద్దని నిపుణులు సూచిస్తున్నారు.

### ఇతర పనులకు శుద్ధిచేసిన మురుగు జలాలు

తాగునీటేతర అవసరాల కోసం శుద్ధిచేసిన మురుగు జలాలను వినియోగించాలని నిపుణులు సూచిస్తున్నారు. హైదరాబాద్ నగరం సహా ఇతర ప్రధాన నగరాల్లో అత్యాధునిక విధానాలతో మురుగునీటిని శుద్ధి చేస్తున్నారు. వాహనాలు, ఇంటి పరిసరాల శుభ్రత, గార్డెనింగ్ తదితర అవసరాల కోసం శుద్ధిచేసిన మురుగు జలాలను ఉపయోగించాలి.

### ఇలా చేయకండి!

ొంతమంది కార్లు, బైక్?లు శుభ్రం చేసేందుకు కుళాయి నుంచి వచ్చే పైపులను వాడుతుంటారు. దీనివల్ల అధికంగా నీరు వృథా అవుతుంది. అందువల్ల తడివస్త్రంతో కారు శుభ్రం చేసుకోవడం మంచిది. బకెట్‌లో నీటిని వినియోగించి తడిగుడ్డతో శుభ్రంచేస్తే 20 లీటర్లు, అంతకంటే తక్కువ నీటితోనే సరిపెట్టేందుకు అవకాశం ఉంటుంది. వాహనాలను పైపుతో కడగటం కారణంగా వాటి మూలల్లో నీరు నిలిచిపోయి తుప్పుపట్టే అవకాశం ఉంది. ఫలితంగా వాటి జీవితకాలం కూడా తగ్గిపోతుంది. నేరుగా నీటితో శుభ్రం చేయాల్సివస్తే ప్రెషర్ (పవర్) వాషర్ లేదా వాటర్ స్ప్రే ఉన్న హోస్ పైపును వాడాలి.

### షవర్ స్నానాలు వద్దు

షవర్‌తో స్నానం చేయడం వల్ల కూడా అధికంగా నీరు వృథా అవుతుంది. అందువల్ల బక్?ట్?నే ఉపయోగించి స్నానం చేయడం మంచిది. షవర్‌తో స్నానం చేస్తే 100 లీటర్ల నీరు వృథా అవుతుంది.అదే బకెట్ అయితే కొంచెం నీరు సరిపోతాయి.

స్నానం చేసేందుకు టబ్‌లు వాడటం వల్ల కూడా అధికంగా నీరు వినియోగం అవుతాయి. దీనివల్ల నీరు ఎక్కువగా వృథా అవుతాయి.

నడకబాటలు, ఇంటి ఆవరణను శుభ్రం చేసేందుకు పైపులతో నీళ్లు కొట్టడం కంటే, మగ్?లు వాడి చిలకరించడం మంచిది. కుళాయి నీరు పట్టేటప్పుడు ఇంట్లోని బిందులు, పాత్రల్లో ఉన్న పాత నీరును వృథాగా పారవేయొద్దు. వాటిని మొక్కలకు పోయడం లేదా తాగునీటేతర అవసరాలకు వాడుకోవడం మంచిది. షేవింగ్ చేసుకునేటప్పుడు, బ్రష్, చేతులు శుభ్రపరుచుకునేందుకు ట్యాప్?ను తెరిచి అలానే వదిలేయకుండా మగ్?ను వినియోగించండి. తద్వారా వృథాను ఆపండి.

### నీటి వృథా వద్దు

కూరగాయలు, పళ్లు కుళాయి కింద శుభ్రం చేయడం కంటే గిన్నెలో నీరు పోసి కడగండి. మొక్కలకు ఉదయం పూట లేదా సాయంత్రం వేళల్లో మాత్రమే నీటిని పెట్టడం ఉత్తమం. ఎక్కువ విస్తీర్ణంలో ఉండే మొక్కలకు మల్చింగ్ చేసినట్లయితే తక్కువ నీటి వినియోగం ఉంటుంది. వాషింగ్ మెషిన్లతో దుస్తులు ఉతకడం మేలు. వీటిని ఉపయోగించడం వల్ల నీరు వృథా కాదు. డిష్ వాషర్లు తక్కువ నీటిని వినియోగించుకుంటాయి. చేతితో శుభ్రంచేసినట్లయితే 90 లీటర్లకుపైగా నీరు వినియోగం అయితే, డిష్‌వాషర్ 11 లీటర్ల నీటితో శుభ్రం చేస్తుంది. కొన్నిసార్లు కుళాయిలు, ఫ్లష్ ట్యాంకుల్లో లీకేజీ అవుతుంటాయి. లీకయ్యే కుళాయి ద్వారా రోజుకు సుమారు 100 లీటర్ల వరకు నీరు వృథా అవుతుంది.



# అమెరికాలో హిస్టారికల్ వరల్డ్ ప్రీమియర్

దేశమంతా ఎదురు చూస్తున్న పాన్ ఇండియా పౌరాణిక దృశ్యకావ్యం 'రామాయణ'. నితీశ్ తివారీ రూపొందిస్తున్న ఈ వెండితెర ఇతిహాసంలో సీతారాములుగా సాయిపల్లవి, రణబీర్‌కపూర్ నటిస్తున్న విషయం తెలిసిందే. దాదాపుగా మూడువేల కోట్ల నిర్మాణ వ్యయంతో రెండు భాగాలుగా నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్న ఈ ఫ్రాంచైజీలోని తొలి భాగం దీపావళి కానుకగా నవంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా హిందీ, తెలుగు, కన్నడ, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానున్నది. ఈ నేపథ్యంలో మేకర్స్ వరల్డ్ ప్రీమియర్‌కు సిద్ధమవుతున్నారు. ఈ నెల 27న సాయంత్రం అమెరికా లాస్ ఎంజెల్స్‌లోని అకాడమీ మ్యూజియం ఆఫ్ మోషన్ పిక్చర్స్‌లో ఉన్న డేవిడ్ గెఫెన్ థియేటర్‌లో ఈ సినిమా వరల్డ్ ప్రీమియర్ జరుగనున్నది. ఆహ్వానం ఉన్నవారికి మాత్రమే ప్రవేశం కల్పించే ఈ ప్రీమియర్‌కు హాలీవుడ్ ప్రముఖుల, దర్శకులు, అంతర్జాతీయ మీడియా ప్రతినిథులు, పలువురు ప్రపంచ సినీ ప్రముఖులు హాజరుకానున్నారు. ఎన్నో అంతర్జాతీయ కార్యక్రమాలకు, ఆస్కార్ వేడుకలకు వేదికగా నిలిచిన అకాడమీ మ్యూజియంలో 'రామాయణ' ప్రీమియర్ జరుగనుండటం భారతీయ సినీచరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘట్టమని మేకర్స్ చెబుతున్నారు. 945మంది ప్రేక్షకులు కూర్చునే సామర్థ్యం ఉన్న ఈ థియేటర్‌లో 3డీ ఫార్మాట్‌లో ఈ సినిమా స్క్రీనింగ్ జరుగనున్నది. ఇక ఈ ఫ్రాంచైజీకి చెందిన రెండో భాగం వచ్చే ఏడాది దీపావళికి రానున్న విషయం తెలిసిందే.

# రివార్డులతోపాటు అవార్డులూ సాధించే సినిమా



నరేశ్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్‌భాస్కర్, అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రధారులుగా రూపొందిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'క్రేజీ కల్యాణం'. బద్రప్ప గాజుల దర్శకుడు. బూసం జగన్‌మోహన్‌రెడ్డి నిర్మాత. ఇటీవలే విడుదలైన ఈ సినిమా థియేటర్లలో ప్రదర్శితమవుతున్నది. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో ఈ సినిమా సక్సెస్‌మీట్‌ని నిర్వహించారు. చిత్ర కథానాయిక అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ 'ఆడియన్స్ రెస్పాన్స్ అద్భుతంగా ఉంది. గట్స్, ప్యాషన్ ఉన్న ఇలాంటి టీమ్ ఉంటేనే, ఈ తరహా విజయాలు సాధ్యమవుతాయి. నేను కమర్షియల్ సినిమాలతోపాటు కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు కూడా చేస్తుండటం వల్ల ప్రేక్షకులకు వినోదంతో పాటు మంచి సందేశం కూడా ఇవ్వగలుతున్నా. వినోదం, సందేశం రెండూ ఉన్న సినిమా 'క్రేజీకల్యాణం" అని పేర్కొన్నారు. దసరా పండక్కి రక్తపాతాలతో కూడిన సినిమాలతోపాటు రక్తసంబంధాల కథల్ని కూడా చూస్తామని ప్రేక్షకులు రుజువు చేశారని, భావోద్వేగాలతో ప్రతి తెలుగువాడినీ కలిపే సినిమా ఇదని, రివార్డ్స్‌తోపాటు ఈ సినిమా అవార్డులను కూడా సాధిస్తుందని అగ్రనటుడు నరేశ్ వీకే నమ్మకం వెలిబుచ్చారు. ఇంకా చిత్రబృందమంతా మాట్లాడారు.

# హానెస్ట్‌గా తీసిన గ్లోబల్ సినిమా 'కల్ట్'




'మొదటి అయిదు నిమిషాలకే ప్రేక్షకులను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లే సినిమా ఇది. ఇదో గ్లోబల్ కంటెంట్. అందుకే ఈ సినిమాను జపనీస్,స్పానిష్ భాషల్లో కూడా డబ్ చేశాం. ఇది భాషను దాటి వెళ్లే సినిమా. రెండు గంటల 20 నిమిషాల పాటు ఇంటెన్స్ డ్రామా ఉంటుంది. యాక్షన్ కంటే ఆడియన్స్ డ్రామాకు కనెక్టవుతారు. నేను ఎక్స్‌పెరిమెంట్ చేసిన ప్రతిసారీ ఆడియన్స్ కనెక్ట్ అయ్యారు. ఇందులో ఎలాంటి ఈక్వేషన్స్, క్యాలిక్యులేషన్స్ ఉండవు. చాలా హానెస్ట్‌గా ఈసినిమా చేశాం. ఇందులో 150మంది ప్రొఫెషనల్ యాక్టర్స్ ఉన్నారు. వారంతా కేవలం నా కోసం ఈ సినిమాలో భాగమయ్యారు. నటుడిగానే కాక, దర్శకునిగా కూడా నాకు సంతృప్తిని ఇచ్చిన సినిమా 'కల్ట్" అని విశ్వక్‌సేన్ అన్నారు. ఆయన నటిస్తూ స్వీయ దర్శకత్వం వహించిన సినిమా 'కల్ట్'. సందీప్ కాకరాల నిర్మాత. ఈ నెల 30న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో విశ్వక్‌సేన్ మాట్లాడారు. ఇంకా నిర్మాత సందీప్ కాకరాల, యాక్టర్ ఈజీ, అనిరుధ్, కార్తికేయ, తారక్ పొన్నప్ప కూడా మాట్లాడారు. గోవాలోని ఒక నిర్మానుష్య ఐలాండ్ ఎస్టేట్‌లో 300మందికి పైగా చిక్కుకుపోవడంతో ట్రైలర్ మొదలైంది. ఆద్యంతం ఉత్కంఠభరితంగా ట్రైలర్ సాగింది. ట్రైలర్‌లో విశ్వక్ పాత్ర విభిన్న కోణాల్లో కనిపించింది. వాస్తవంగా జరిగిన భయానక సంఘటనల స్ఫూర్తితో రూపొందిన తొలి ఇండియన్ స్లాషర్ థ్రిల్లర్ ఇదని మేకర్స్ చెబుతున్నారు.

# షూటింగ్ పూర్తి




మెగా హీరో సాయిదుర్గతేజ్ నటిస్తున్న యాక్షన్ అడ్వెంచర్ 'సంబరాల ఏటి గట్టు' రోహిత్ కేపీ దర్శకత్వంలో ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై కె.నిరంజన్‌రెడ్డి, చైతన్యరెడ్డి నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రం షూటింగ్ విజయవంతంగా పూర్తయింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఆదివారం మేకర్స్ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన 'బిహైండ్ ది సీన్స్' వీడియోలో ఈ సినిమా కోసం వేసిన భారీ సెట్స్‌ని, కొన్ని రా యాక్షన్ సన్నివేశాలతోపాటు టీమ్ మధ్య ఉన్న ఎమోషనల్ బాండింగ్‌ని కూడా చూపించారు. పదికి పైగా భారీ షెడ్యూల్స్‌తో 160 రోజులకు పైగా షూటింగ్ జరిపామని, సాయిదుర్గతేజ్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ మూవీగా 'సంబరాల ఏటిగట్టు' నిలుస్తుందని మేకర్స్ తెలిపారు. షూటింగ్ పూర్తయిన సందర్భంగా యూనిట్ మొత్తానికీ కృతజ్ఞతలు తెలుపుతూ, టీమ్‌తో కలిసి హీరో సాయిదుర్గతేజ్ సంబరాల్లో పాల్గొన్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రంలో కన్నడ నటుడు ధనంజయ, ఐశ్వర్యలక్ష్మి, జగపతిబాబు, నరేష్ వీకే, సాయికుమార్, శ్రీకాంత్ మేక, అనన్య నాగళ్ల ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: వెట్రి పళనిసామి, సంగీతం: బి.అజనీష్ లోక్‌నాథ్.



# ఈనెల 30న జ్యోతి పూర్వాజ్ "కిల్లర్" రిలీజ్

జ్యోతి పూర్వాజ్, పూర్వాజ్ ప్రధాన పాత్రలు చేసిన సై ఫై థ్రిల్లర్ సినిమా "కిల్లర్". మనీష్ గిలాడా, చంద్రకాంత్ కొల్లు, విశాల్ రాజ్, అర్చన అనంత్, గౌతమ్ చక్రధర్ కొప్పిశెట్టి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. పూర్వాజ్ , పద్మనాభ రెడ్డి.ఏ నిర్మిస్తున్నారు. పూర్వాజ్ దర్శకత్వం వహించాడు. ఈ నెల 30న థియేటర్లలో మూవీ రిలీజ్ కానుంది. ఈ నెల 21న ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఓవర్సీస్‌లోనూ "కిల్లర్" మూవీ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఓఎంజి పిక్చర్స్ ఈ సినిమాను ఓవర్సీస్ డిస్ట్రిబ్యూట్ చేస్తోంది. ఈ సంస్థ "కిల్లర్" సినిమాను అమెరికా, యూరప్, కెనడా, అరబ్ దేశాలు, మలేషియా, న్యూజిలాండ్, రష్యా వంటి దేశాల్లో విడుదల చేయనుంది.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713